నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 26-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:71 పేజీలు:6 వెల: రూ.1/-

నమ్మలేని నిజాలు

కప్పలు మాయం
శిబిరాల్లో ప్రత్యక్షం
తైలం బావులు.

నీతి పాలన
ఉచితం సముచితం
మంచికి ఓటు.

ప్రపంచ కప్పు
మనకలల కప్పు
మనకే ఒప్పు.

విశ్వమే విద్య
విద్య నిగూడ నిధి
నేర్చు నడుచు
కీళ్ల నొప్పులు
అరిగిన చిప్పలు
ముది తిప్పలు

– రేడియమ్
సెల్: 9291527757

నీనిజాలు

ముఖ్యమంత్రి కేసీఆర్
రెండు చోట్ల పోటీ !
ఒక దగ్గర భోజనాలు
ఒక దగ్గర రోటీ !

గతంలోని నాయకులే
చెప్పినట్టి విద్య !
ఆధిపత్య పోరంటూ
ఎన్నికలొక మిథ్య !

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

బీఆర్ఎస్ ను ఓడించడం ఎవరితరం కాదు.. నన్నపునేని నరేందర్

హైదరాబాద్, అక్టోబర్ 25:బీఆర్ఎస్ ను ఓడించడం ఎవరితరం కాదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధిపై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ 34వ డివిజన్ అధ్యక్షులు పరిమిల్ల బిక్షపతి, 36వ డివిజన్ అధ్యక్షులు ఎస్కె.సోహెల్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ? గత పాలకులు వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిని వెనుక పడేశారని, ప్రజల అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం తోడ్పాటునందించలేదన్నారు. ప్రజలను అడ్డం పెట్టుకొని వారి వ్యక్తిగతంగా సంపాదించుకున్నారే తప్ప ఏనాడు నియోజకవర్గం బాగు కోరలేదన్నారు.

తాను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ అవసరాలు తెలిసిన వ్యక్తిగా ఒక నిరుపేదకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మునుపెన్నడూ చూడని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించానన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ కు అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వన తాను చేస్తున్న అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలపాలని వారు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని, సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ? వరంగల్ నగరంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ ఫలాలు నిరుపేదలకు ఉపయోగకరంగా ఉన్నాయని వరంగల్ జిల్లా కేంద్రం తీసుకురావడం, కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రూ.1250 కోట్లతో నిర్మించడం, వరంగల్ బస్టాండ్, రోడ్లు, డ్రైనేజీ, డబుల్ బెడ్ రూములు, అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్న కేసీఆర్, ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని చేరినట్లు వారు చెప్పారు.

ఎమ్మెల్యే నరేందర్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఎండీ ఫూర్జన్, బీఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, శర్ఫొద్దీన్, బుపాల్, సురేష్, యాకయ్య, అధ్యక్షుడు గుల్బర్, అక్బర్, సురేష్, రాంకీ, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కారే కావాలి సారే రావాలి అనే నినాదంతో బైక్ పై జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్న కేసీఆర్ వీరాభిమాని మహేష్(వికలాంగులు) కేసీఆర్, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను తన బైక్ పై ప్లెక్సీలు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా నేడు శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నన్నపునేని నరేందర్ ను కలిసి తన బైక్ యాత్ర గురించి వివరించి, అభివృద్ధి పథకాలు, తన యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే నరేందర్ కు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన ప్రచారం కొనసాగుతుందని మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మహేష్ ను అభినందించారు.

ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అభాండాలు సరికాదు

–శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ అక్టోబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అబాండాలు సరికాదని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో కూడా జరుగుతున్నదని, ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని విమర్శించారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ రావాలని, మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్?నే నమ్ముతారని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులల్లో తనపై కూడా కొన్ని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు తనతో విడిపోవచ్చని, అయినా వారి విజయాన్నే కోరుకుంటున్నాని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనకు అభిమానులు, మిత్రులు ఉన్నారని.. బీఆర్ఎస్?ని, కేసీఆర్?నే గెలిపించాలని వారందరికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఈ వయస్సులో తాను పార్టీలు మారాల్సిన అవసరం లేదని వెల్లడించారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను కానీ, తన కుమారుడు కానీ పోటీ చేస్తామన్నారు. అంతే కానీ పార్టీ మారేదిలేదని తెలిపారు. అవసరమైతే ఈ పార్టీ నుంచే ఇప్పుడే పోటీచేసే వాడినని చెప్పారు. పక్క పార్టీలోకి వెళ్లి పోటీచేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలన్నారు.

నేటి కందం– నేటికి అందం

కం॥ ప్రహారమామజరుగు చుండెడి
గహహింసను ప్రశ్నకానెడి కరాట నిశ్చేయమే
గహహింసాచ ట్టమ్ము
మ హిళలకై– రూపుదాల్చె– మనసోరుమనన్!!

(అక్టోబర్ 26–10–2006 గృహహింసా చట్టం వచ్చిన రోజు..)

–రాధశ్రీ
సెల్:9494481210

వచ్చే ఎన్నికల్లో ఢిల్లీ పార్టీలకు బుద్ధి చెప్పాలి : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, అక్టోబర్ 25: తెలంగాణ రాష్ట్రం రాకముందు అభివృద్ధి శూన్యం. కరెంటు, నీళ్లు లేక రైతులు ఆగమయ్యారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం ఆనవాయితీ ప్రకారం మంత్రి బొమ్మకల్ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు కరెంటు ఎప్పుడు వస్తదని రైతుల ఎదురు చూసేవారు. కరువు కాటకాలతో రైతులంతా దుబాకియి కివలసలు వెళ్లారు.

మానేరు డ్యాం తలాపున ఉన్నా తాగటానికి చుక్క నీరు ఉండకపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక అభివృద్ధిలో కరీంనగర్ దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెడితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ సంపదను ఆంధ్రులు దోచుకెళ్లారు.

అభివృద్ధి చెందిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. కరీంనగర్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రానున్న ఎన్నికల్లో ఢిల్లీ పార్టీలకు బుద్ధి చెప్పాలి. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ప్రజల మధ్యలో ఉన్న నాయకుడికి పట్టం కట్టాలి. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 25:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి(ఓఒం ఖజీటఎజీటవలవనిటవతీ ఖీవటటఎ)అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన వార్డు మెంబర్ ఆకుల యాదగిరి తండ్రి వెంకట్, బిల్లింగ్ పైనుంచి కింద పడిన వడ్ల వెంకట్‌ను పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీని చ్చారు. అంతకుముందు హవేలీ ఘన పూర్ మండలం కుచన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో దుర్గారి ఎల్లవ్వ, ఇర్ల కిషన్, తలారి సంజీవులు, అరిక రాములు, దుర్గారి రమేష్, లింగాల అనిల్, సంపత్, చింతకింది మల్లేశం, శతెల్లి శ్రీనివాస్, తొగిట వెంకట్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్యా రెడ్డి, ఖంఆూ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మెదక్ మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు మాణిక్య రెడ్డి, కొంపల్లి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు తోగిట మళ్లయ్య, పాల్గొన్నారు.

ఇద్దరు భారత సంతతి శాస్త్రవేత్తలకు అమెరికా సైంటిఫిక్ అవార్డు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: ఇద్దరు భారతీయ సంతతి శాస్త్రవేత్తలకు అమెరికాలో అరుదైన గౌరవం దక్కింది. అశోక్ గాడ్గిల్, సుబ్రా సురేశ్‌లకు నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అవార్డు దక్కింది. అమెరికాలో టెక్నాలజీ రంగంలో ఇచ్చే అత్యున్నత అవార్డు ఇదే కావడం విశేషం. మంగళవారం రోజున ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఈ పతకాలను అందజేశారు.

అశోక్ గాడ్గిల్ ప్రస్తుతం కాలిఫోర్నియా వర్సిటీలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. లారెన్స్ బెర్కిలీ నేషనల్ ల్యాబ్‌లో సీనియర్ సైంటిస్టుగా ఉన్నారు. సుస్థిర అభివృద్ధి రంగంలో ఆయన ఆవిష్కర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. శుద్ధ నీరు, ఇంధనం, శానిటేషన్ డెవలప్మెంట్‌కు అవసరమైన సమర్థ సాంకేతిక విధానాలను ఆయన డెవలప్ చేశారు. ముంబైలో గాడ్గిల్ జన్మించారు. ముంబై వర్సిటీలో ఆయన ఫిజిక్స్ చదివారు. కాన్పూర్‌లో ఐఐటీ పీజీ చేశారు. బెర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి ఎంఎస్, పీహెచ్‌డీ పూర్తి చేశారు.

మరో శాస్త్రవేత్త సుబ్రా సురేశ్.. అమెరికాలో బయో ఇంజినీర్‌గా చేస్తున్నారు. గతంలో మాసాచుసెట్స్ టెక్నాలిజీ ఇన్స్‌టిట్యూట్‌లో డీన్ గా చేశారు. ఇంజినీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సెన్సెస్, మెడిసిన్ రంగాల్లో పరిశోధన చేశారు. ఎంఐటీలో ఓ విభాగానికి అధిపతిగా పనిచేసిన తొలి ఆసియా వ్యక్తిగా సురేశ్ రికార్డు క్రియేట్ చేశాడు. సైంటిస్టు సరేశ్ ముంబైలో జన్మించారు. మద్రాసు ఐఐటీలో బీటెక్ చేశారు. ఐయోవా స్టేట్ వర్సిటీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ చేశారు. ఎంఐటీ నుంచే పీహెచ్‌డీ కూడా పూర్తి చేశారు.

శాస్త్ర సాంకేతిక రంగానికి అసాధారణ రీతిలో సేవలందించినందుకు ప్రత్యేక గుర్తింపు అమెరికా ప్రభుత్వం నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అవార్డులను అందజేస్తుంది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఉన్న సవాళ్లను ఈ యోధులను ఎదుర్కొన్నారని, ఇన్నోవేటివ్ విధానాలతో సమస్యలను పరిష్కరించారని అమెరికా సర్కారు ఓ ప్రకటనలో తెలిపింది.

బిఆర్ఎస్ కు చెక్ పెట్టేది మేమే -రాజగోపాల్ రాజీనామా వ్యక్తిగతం -కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 25(నేటినిజం ప్రతినిధి) తెలంగాణాలో బిఆర్ ఎస్ పాలనకు తెరదించేది తామేనని అన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. ఢిల్లీకి వెళుతున్న ఆయన ఎయిర్ పోర్ట్ లో మీడియాతో మాట్లాడుతూ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారడంపై స్పందిస్తూ, రాజగోపాల్ రెడ్డికి పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని, జాతీయ స్థాయిలో పదవి కట్టబెట్టామని చెప్పారు. అయినా పార్టీ మారడం ఆయన వ్యక్తిగత నిర్ణయమని వివరించారు. అయితే, వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు బీజేపీ ప్రత్యామ్నాయం కాబోదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. బీజేపీకి రాజీనామా చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని కిషన్ రెడ్డి తప్పుబట్టారు. బీజేపీ పోటీలో లేదని వారు అనుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టేది తామేనని కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.

బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పగడాల సుధాకర్

హైదరాబాద్ అక్టోబరు 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); బిసి సంక్షేమ సంఘం బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా పగడాల సుధాకర్ ముదిరాజ్ నియమితులైనారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దశాబ్దాలు తరబడి అని అన్యాయంకు గురవుతున్న బిసిలు ఐక్యతతోనే రాజ్యాధికారాన్ని సాధించగలుగుతారని అన్నారు.దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్పుడే న్యాయం చేసినట్లునని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలకు పైగా గడిచిందని, ఇప్పటికైన పాలకులు, అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.. ప్రతి బిసి చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్లు సాధించేందుకు కంకణ బద్ధులై పోరాటం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి సంక్షేమం రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా బిసి లఅభి వృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన సుధాకర్ సేవలను గుర్తింపు ఆయనను బిసి సంక్షేమ సంఘం బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా నియమించారు. అనంతరం పగడాల సుధాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో బిసిలకు అభివృద్ధికోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఆర్.కృష్ణయ్య చేసే పోరాటాలకు ముందుండి మరింతగా సహకార్ని పూర్తి స్థాయిలో అందించగ లనన్నారు. తనపైన నమ్మకం ఉంచి బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా నియ మించిన ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర స్థాయిలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుని ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఉద్య మించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారా యణ, నీల వెంక టేష్, సి. రాజేందర్, వేముల రామకృష్ణ, రాజ్కుమార్, నందగోపాల్, శివా, జిల్లపల్లి అంజీ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా.. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 25:బోధన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో తన ప్రచారాన్ని చేపట్టారు. పట్టణంలోని వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని చేశారు. పార్టీ అధికారంలోకొస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైద్దని మాజీ మంత్రి వివరించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో బోధన్ నియోజకవర్గం జిల్లాను పెద్ద ఎత్తున అభివృద్ధి పరచాలని ఆనాడు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ పథకాన్ని అమలు పరిచామన్నారు. సాగునీటి కొరత లేకుండా నిజాంసాగర్ కాలువలకు 500 కోట్లతో రీ మోడలింగ్ పనులను చేపట్టామన్నారు.

నిజాంసాగర్ నీరు చివరి ఆయకట్టుకు అందించి ఏర్పాట్లు ఆనాడు చేయడం జరిగిందన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందడంలో ఇబ్బందులు ఎదురైతే ఆలీ సాగర్ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సాగునీరు అందించామని, రైతులకు కష్టాలు లేకుండా చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని వివరించారు. రాష్ట్రంలో అతి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, బోధన్ లో కూడా ప్రజలు తనను మరొకసారి ఆశీర్వదిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలకు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందజేస్తామన్నారు. బోధన్ లో సుదర్శన్ రెడ్డికి ఆకర్షితులై ఎంతో మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాషా మొయినుద్దీన్, పలువార్డ్ ల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ బీజేపీకి షాక్.. బీజేపీకి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా

హైదరాబాద్ అక్టోబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఇన్నాళ్లు బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయని చెప్పుకున్న కాషాయ పార్టీకి ఒక్కొక్కరుగా గుడ్‌బై చెబుతున్నారు. 52 మంది అభ్యర్థులతో తొలిజాబితాను విడుదల చేసిన తర్వాత పార్టీని వీడుతున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. తాజాగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

దీనితోఎన్నికల వేళ తెలంగాణ బీజేపీకి గట్టి షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామానా చేస్తూ పార్టీ అధిష్ఠానానికి లేఖరాశారు.15 నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన.. తన పదవికి రాజీనామా చేసి ఉపఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేశారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో చావుదెబ్బతిన్నారు.

పార్టీ అగ్రనాయకత్వం ఆ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నప్పటికీ.. కారు పార్టీ ప్రభంజనం ముందు నిలువలేక చతికిలబడ్డారు. మళ్లీ అదే బీజేపీ నుంచే పోటీచేస్తే తన రాజకీయ భవిష్యత్‌కు ప్రశ్నార్థకమవుతుందని అనుకున్నారో ఏమో.. ఆ పార్టీకి రాజీనామా చేశారు.

నేడు మునుగోడుకు సీఎం కేసీఆర్.. ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నల్గొండ, అక్టోబర్ 25:జిల్లాలోని మునుగోడులో రేపు జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పకలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, బందోబస్త్ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. అలాగే పలు వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఎన్నికలు సమీస్తున్న తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రేమ ఆహ్వానం సేవ

చిమ్మపూడి ఫౌండేషన్

సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవా సంస్థ

చతుర్థ వార్షికోత్సవం

తేది : 28-10-2023 శనివారం సా॥ 5-30 గం॥లకు

వేదిక : ఎన్టీఆర్ కళా మందిరం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాదు.

ముఖ్య అతిథి, సన్మానకర్త, వార్షిక సంచిత అవిష్కర్త :

డా॥ కె.వి.రమణ (ఐ.పి.ఎస్. రిటైర్డ్), తెలంగాణ ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : డా॥ పాలకుర్తి మధుసూదనరావు, పూర్వడైరెక్టర్, దూరదర్శన్ & పూర్వ స.ఈ.ఓ. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్, టి.టి.డి.

విశిష్ట అతిథి : డా॥ వకుళాభరణం కృష్ణమోహనరావు, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఐ.సి. కమిషన్

గౌరవ అతిథి : శ్రీ పి.వి. ప్రభాకరరావు, చైర్మన్, గ్లోబల్ ఫౌండేషన్

ప్రత్యేక అతిథి : శ్రీ సుధామ, ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథి : శ్రీమతి జి. సత్యవాణి, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త

శుభాకాంక్షలు : శ్రీ భాష్యం యదుమోహన్, Y8 టీ.వీ. ఛానల్ డైరెక్టర్

సభా సమన్వయకర్త: శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి , నంది అవార్డు గ్రహీత, వ్యవస్థాపక అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్

సేవా పురస్కార గ్రహీతలు :

డా॥ యం.కె. రాము – రసమయి
శ్రీ శిరోమణి వంశీరామరాజు – వంశీ ఇంటర్నేషనల్
శ్రీ లంకా లక్ష్మీ నారాయణ – యువకళావాహిని
శ్రీ మద్దాళి రఘురామ్ – కిన్నెర ఆర్ట్ థియేటర్స్
శ్రీమతి ఇ. భవాని – అభినందన
శ్రీ గుదిబండి వెంకటరెడ్డి – ఆరాధన
డా॥ ఆచార్య ఫణీంద్ర – యువభారతి
శ్రీ వేమరాజు విజయకుమార్ – నవ్య నాటక సమితి
శ్రీ కొమందూరి రామాచారి – లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి
శ్రీ కొమర్రాజు జ్ఞానకుమార్ – కొమర్రాజు ఫౌండేషన్

పత్రికాధిపతులకు సత్కారం

శ్రీ బైస దేవదాసు – నేటి నిజం
శ్రీ పాత్తూరి సుబ్బారావు – సాహితీకిరణం
డా॥ మహమ్మద్ రఫీ – కళ

న్యాయ నిర్ణేతలకు సత్కారం

డా॥ గడ్డం శ్యామల
శ్రీ చౌదూరి నరసింహారావు

ఉపన్యాస పోటీల విజేతలకు నగదు, గ్రంథాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

కేంద్ర సంచాలకులకు సత్కారం

డా॥ కోవెల శ్రీనివాసాచార్య – నిర్మల్
శ్రీ వేదార్థం మధుసూదన శర్మ – నాగర్‌కర్నూలు
శ్రీ గుండ్ల రాజు – సిద్ధిపేట
శ్రీ అంజన్‌కుమార్ – హన్మకొండ
శ్రీ లింగాల శ్రీనివాస్ – సూర్యాపేట
శ్రీమతి పులిమళ్ల సునంద – భద్రాద్రి కొత్తగూడెం

సాంస్కృతిక కార్యక్రమం :

పేరిణి ప్రకాశ్ గారి శిష్య బృందంచే పేరిణి నాట్య ప్రదర్శన

ఆహ్వానించువారు

చిమ్మపూడి ఫౌండేషన్ కార్యవర్గం

హైదరాబాదు

నేటినిజం
సాహితీ కిరణాలు
website:www.netinijam.com
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 26-10-2023

నానీ



ఆనాడు
"ఆడపిల్ల'వన్నాను
నా పాలిటి
అన్నపూర్ణవయ్యావు

-డా. సి. భవానీదేవి
9866847000

ఘంటారావం

మాటల్లో పొదుపును
పాటించు
బతుకు బాటలో
కుదుపును నివారించు.

అవసరాల్ని తీర్చేది
ప్రకృతి
అత్యాశకుపోతే
వికృతి.

హృదయాల్ని
మీటేమాట
విజయాల్ని
నాటే తోట.

ఆగ్రహాన్ని
త్యజించు
నిగ్రహాన్ని
ఆర్జించు.

-గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964

సామాజిక సంఘర్షణల చిత్రణే 'జూలూరు పథం'

హైదరాబాద్‌లో జూలూరు గౌరీశంకర్ రచించిన "జూలూరు పథం' పుస్తకావిష్కరణలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీనియర్ జర్నలిస్టు కే. శ్రీనివాస్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జూలూరు గౌరీశంకర్, ఘంటా చక్రపాణి.

తెలంగాణ సామాజిక సంఘర్షణల చిత్రణే 'జూలూరు పథం' దీర్ఘ కవిత అని వక్తలు కొనియాడారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ ఆత్మకథనాత్మక కవిత్వం 'జూలూరు పథం' పుస్తకా విష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ ఈ కవిత్వం చదివితే తెలంగాణ ఉద్యమ కాలంనాటి స్ఫూర్తి, విలువలు గుర్తుకొస్తాయన్నారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ జూలూరు గౌరీశంకర్ ఆత్మకథతో పాటు యాభై ఏళ్ల తెలంగాణ సామాజిక జీవన చరిత్రను కలగలిపి రాశారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యశీలుడు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు కావడం సమాజానికెంతో మేలు జరుగుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. జూలూరు ఆత్మకథ మాత్రమే కాదని, సమకాలీన తెలంగాణ ఆత్మకథ కూడా అని అన్నారు. సభాధ్యక్షత వహించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ... తెలంగాణ సామాజిక కల్లోలాల నుంచి ఉద్భవించిన కవి, తెలంగాణ ఉద్యమ పాదముద్ర జూలూరు అంటూ కొనియాడారు. కవి జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ.. "ఇది తానొక్కడి ఆత్మకథా కవిత్వం కాదని, విప్లవ, బహుజన, తెలంగాణ అస్తిత్వ ఉద్యమాలతో మమేకమైన వారి సామూహిక జీవన పథం' అని అన్నారు. సమాజంలో కులం బలంగా పాతుకుపోయి ఉందనడానికి తనకెదురైన అనుభవాలే సాక్ష్యమంటూ కొన్ని సంఘటనలను పేర్కొన్నారు. సభకు డా॥ యాకూబ్ స్వాగతం పలికారు. కవులు కే.శివారెడ్డి, ప్రసేన్, సీతారాం, కోయ కోటేశ్వరరావు, ఎస్. రఘు, ప్రొఫెసర్ కాసీం. ఆశారాజు, కుప్పిలి పద్మ, డా॥ సుద్దాల అశోక్ తేజ, వడ్డేపల్లి కృష్ణ, వీక్షణం వేణు గోపాల్, డా॥ నాళేశ్వరం శంకరం, పులికొండ సుబ్బారావు, కందుకూరి శ్రీరాములు, ఘనపురం దేవేందర్, సూర్య ధనుంజయ, డా॥.భీంపల్లి శ్రీకాంత్, డా॥ చమన్, సుబ్బయ్య, శాంతారెడ్డి, ఆనందాచారి, చీకోలు సుందరయ్య, వనజ, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, డా॥ఎస్.రఘు, హెచ్చార్కె దంపతులు, ఉషారాణి, వద్దిరాజు ప్రవీణ్‌కుమార్, రాజలింగం తదితరులు జూలూరుని అభినందించారు.

ఆదిలాబాద్ కవన పరిమళం-'ఇప్పగాలి'

- రమణ వెలమకన్ని
సెల్:9866015040

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 22 మంది కవులు రాసిన 43 కవితల సంకలనం **"ఇప్పగాలి"** సంపాదకులు ప్రముఖ కవి డా॥ ఉదారి నారాయణ.

స్థానికతకు పెద్దపీట వేస్తు ఆదిలాబాద్ సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాన్ని చిత్రిక పట్టిన కవితలు యివి. ఆదిలాబాద్ పేరు చెప్పగానే అడవి గుర్తుకొస్తుంది. అడవి బిడ్డలు, గిరిజనులు, వారి సంవేదనం, రాజ్యాంగంలో వారికి దక్కాల్సిన హక్కులు, భాగస్వామ్యం గురించి కవులు బలంగా స్పందించారు.

"సుక్కలమాసనాడు
సూరుకు అతికించిన
బ్యాగద తడి ఆరకముందే
ముసురు సురయ్యేది
కట్క కూలిందంటే
కిటికీ తెర్వనంత ఆన నెల్లాండ్లు ఇంటి సుట్టమై నిలిచేది.

అప్పుడు.. ఇంటింటా జొండ్లు గోధుమలు ముందు వోసుకొని నెలగాసం ఇసురుకుంజేసేది. మొర్రి గింజలు గొట్టుకొని, శనగల పల్లీ లెంచుకొని ఇప్పపూలు కాల్చుకొని.. ఇష్టంగా నమిలేది.

యిలా నెల రోజులూ వాన ముసురులా కమ్ముకుంటే అడవి జీవుల ఆహారపు అలవాట్లను మన కళ్ళ ముందు ఆరబోస్తారు చిందం ఆశన్న.

"మంచం కాళ్ళకట్టకు జండకాయలొత్తుకుని
పిండిపాశంల కలుపుకొని
ప్రీతిగా తినేది" అంటు త్రేంగ్చేలా వడ్డిస్తారు ఆశన్న. కుల వివక్షను ఎండగడ్తు, అగ్రవర్ణపు జాత్యాం హాకారాన్ని నిరసిస్తు రవికాంత్ జాదవ్ **'సుదీర్ఘ సంఘర్షణ'**కు తెరలేపారు.

"ఊరి చివరి గుడిసెలని అడుగు మూలకే ఎందుకని
ఊరి మీద పనిచేసే పనుల్లోని పారిశుధ్య కార్మికులనడుగు
మేము మాత్రమే ఎందుకని
ఊళ్లో వున్న మాదిగ ఆడకట్ల అభివృద్ధినడుగు
కులం చెక్కిన చరిత్ర ఏంటిదో
వాటి బతుకు చరిత్రకు పాతర ఏంటిదో
మూలాలను అడుగు
కులం ఎంత ఆటవికమైందో" నిజమే! ఇప్పటికీ మాల, మాదిగల గుడిసెల్ని ఊరికి దూరంగా విసిరేసిన



ప్రతులకు: ఉదారి నారాయణ
ఇ.నెం.4-112/7/2
కేసిబి గార్డెన్ ఎదురుగా
రోడ్ నెం.03, భగవతీనగర్
ఆదిలాబాద్- 504 001

గ్రామాలు లేకపోలేదు!

రైతన్నల వెలతలని **'నవ్వుతున్న గాయం'**గా వర్ణిస్తున్నాడు మణికేశ్వర్. నవ్వడమంటే ఎక్కిరించడమే.. హేళన చేయడమే!

"నా.. ఒంటిపై చెమటలు పట్టినప్పుడు
తెలిసింది
నా బ్రతుకు నవ్వుతున్న గాయమని
పంట అమ్ముకోవడానికి
పడిగాపులు కాసినప్పుడు తెలిసింది
మార్కెట్లో నేనూ
ఓ అంగడి సరుకునని
మారుపేరు రైతునని"

ఈ గాయం మాని రైతు గుండె నిండా నవ్వుకునే రోజు ఎప్పుడొస్తుందో?

"జై జవాన్.. జై కిసాన్" నినాదాన్ని అందుకున్నారు లాల్ బహదూర్ శాస్త్రి. జవాన్లని 'రెప్పలార్పని వీరులు'గా అభివర్ణిస్తున్నాడు లక్ష్మీనారాయణ అంపెల్లి.

"విశ్వవ్యాప్త భారత కీర్తి ప్రతిష్ఠల కోసం
వెండి అంచులపై తమ ఎర్రని నెత్తుటితో
మెత్తని తివాచీ పరిచే త్యాగాల జవాన్లు వీళ్ళు" హిమాలయ పర్వత శ్రేణిని వెండి అంచుతో పోల్చడం బాగుంది.

మను ధర్మంపై తన అక్షరాస్త్రాన్ని సంధిస్తున్నాడు అల్లూరి భూమన్న.

మనిషిని మనిషిగా చూడని ధర్మం
మనుధర్మం కాదని
మనుధర్మ శాస్త్రాన్నే
సడిరోడ్డుపై కాల్చిన
కాల్పనికతకు తావులేదన్న
కాలజ్ఞాని..
సామాజిక అంతరాలను
తన రాజ్యాంగపు విల్లును ఎక్కుపెట్టి
నేల కూల్చిన సామాజిక విప్లవకారుడు..
మనిషిని మనిషిగా చూడటమే
అసలైన మానవత్వమని చాటిన
అజరామరుడు..
ఎవరు? ఇంకెవరు? బాబా సాహెబ్ అంబేద్కర్ మహాశయుడే!

ఈ మధ్య కాలంలో వయోవృద్ధుల సాధక, బాధల్ని పరామర్శిస్తు అసంఖ్యాక కవితలు వెలువడ్తున్నయి.

"కన్న సంతానానికి భారమై
కడుపు తీపిని చంపుకున్న అనాథలు
సమాజానికి దూరమై
మండుటాకులై రాలుతున్న ఎండుటాకులు..
'పండెటాకులు
ఎండురాకులై రాలనివ్వద్దంటే
వెయ్యి జనాభాకో వృద్ధాశ్రమం కావాలి' అంటున్న సీనియర్ కవి జి. ఆర్.కుర్మే సాహిత్యానికి ఓ సామాజిక ప్రయోజనం వుండాలని ఆశిస్తారు.

"సమ సమాజాన్ని స్థాపించడమే
కావాలి కవితకు లక్షణం" అన్నది కుర్మే ఫిలాసఫీ.

రోజుకూలీ జీతగాళ్ళను **'సంచారులు'**గా అభివర్ణిస్తు హృద్యమైన కవితను అందించారు వరప్రసాద్ కొప్పుల.

ఆదిలాబాద్ జిల్లాలోని **'భానాపూర్'** పట్టణంలో యిరుకు బస్తీల్లో మగ్గుతున్న పసిమొగ్గల దీన బతుకుల్ని దృశ్యమానం చేస్తారు రిజ్వాన్ అహ్మద్‌ఖాన్.

"నిలువెల్లా రంపపు గాయంతో ఉనికిని కోల్పోతున్న
అడవి సొమ్మసిల్లింది" అంటు అడవుల ఆక్రందను వినిపిస్తారు ఉదారి నారాయణ.

యిలా ఏరుతూ పోతే భావుకతను అల్లుకుని కవితా ప్రియుల్ని అలరించిన కవితలు చాలానే వున్నయి.

గుస్సాడి నృత్యాలు, దండారి నాట్యాలు, కోలాటం ఆటలు మున్నగు అడవి నృత్య భంగిమల్ని బొల్లారపు బాబన్న మన ముందుం చుతే, విధ్వంసక వలయాన్ని ఛేదిస్తారు వేణుగోపాల్ రెడ్డి. కంది రామకృష్ణ రాతిది గొంతు కతో ధిక్కార స్వరం ఎగురవేస్తే, చెప్పు లు కుట్టే శ్రామికుడి మనఃస్థితికి అద్దం పడ్తారు రవికాంత్ జాదవ్.

కరోనా ఖతర్నాక్ తనాన్ని నేరెళ్ల రంగాచార్య ఎండగడితే.. మనిషితనం కోసం వెంపర్లాడతాడు కమ్మల నర్సిములు.

ఆదిలాబాద్ కవనంలోని **'ఇప్పగాలి'**ని ఆఘ్రాణించండి.. అనుభూతించండి..

కాలంతో పాటు నడిచే కవయిత్రి రజిత!

సమీక్షకులు

- దాస్యం సేనాధిపతి
సెల్: 94405 25544

కాలంతో పాటు అడుగుటు వేస్తూ.. స్వీయ ఆవేదనలను అధిగమిస్తూ, అస్తిత్వ ఉద్యమాలన్నింటికీ అండగా నిలిచిన అనిశెట్టి రజితగారు సమ సమాజ నిర్మాణం కోసం దశాబ్దాలుగా కవిత్వం రాస్తున్నారు. అక్షరం అంటే మక్కువ చూపే ఆమె.. బాల్యం నుండే సమాజంలోని విభిన్న అస్తిత్వాలను గమనించి.. బాధితుల పక్షాన నిలిచి.. తన కవిత్వం ద్వారా చైతన్యపరిచే ఓ సుగుణాన్ని సొంతం చేసుకున్నారు. ఆమె కవిత్వం నిండా సమాజంలోని బలహీనులు, పీడితులు, కష్టాలే కానవస్తాయి. సమాజంలో సదా వివక్షకు గురయ్యే మహిళల పక్షాన నిలిచి.. వారిలో స్వాభిమానాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకు రజితగారు చేస్తున్న సాహితీకృషి అభినందనీయం. అభ్యుదయ భావాలు అణువణు వునా పుణికి పుచ్చుకున్న ఆమె సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను ఎదిరించడం.. ఎండ గట్టటం.. ఓ రకంగా చెప్పాలటే ధిక్కార స్వరానికి ఆమె చిరునామాగా మారడం విశేషం! ఆమె కవిత్వంలో అడుగడుగునా ప్రగతి శీల భావాలు.. ప్రగతిపథంవైపు నడిపించే ఆలోచ నలు.. ప్రతి హృదయాన్ని తాకే పదబంధాలు కానవస్తాయి. బహు గ్రంథకర్తగా నేనొక అనేక సంకల నాలకు సంపాదకత్వం వహించిన అను భవం ఆమెకున్నది.

బాధకు పర్యాయపదం కవిత్వమనీ.. దుఃఖం నుండి ఊరటనిస్తూ అందరినీ ప్రక్షాలనం చేసేదీ కవిత్వమని భావించే రజితగారు ఓ తత్వవేత్త పేర్కొన్నట్లు అనుభవాన్ని శ్వాసించి.. కవిత్వాన్ని శ్వాసగా వదులుతున్నారు. రవీంద్రుడు పేర్కొన్నట్లు.. కవిత్వం.. మనిషితనం వేర్వేరు కాదని.. కవిగా జీవిస్తే చాలదు. మనిషిగా జీవిస్తేనే కవిగా జీవించినట్లవుతుందని బలంగా నమ్మే రజితగారు కవయిత్రిగా రాస్తున్న రచనల్లో మనిషితనాన్ని చూస్తాం. 1984లో **"గులాబీలు జ్వలిస్తున్నాయి"** నుండి 2023లో ప్రస్తుతం వెలువరించ చిన **'కాలం కాన్వాస్‌మీద'** కవితా సంపుటి వరకు రజితగారు తమదైన శైలిలో.. విలక్షణమైన అభివ్యక్తితో.. శిల్పంలో చతురతను ప్రదర్శిస్తూ రచనలు చేయడం అభినందనీయం. **'ప్రజా స్వామిక రచయిత్రులు వేదిక'** వ్యవస్థాపనలో.. నిర్వహణలో.. క్రియాశీలకమైన పాత్ర పోషిస్తూ.. మహిళా సృజనకారులను ప్రోత్సహిం చడం స్వాగతించదగింది.

స్వయంగా ఇప్పుడు ఆమె వెలువరించిన **'కాలం కాన్వాస్ మీద'** కవితా సంపుటిలో 50 కవితలు కొలువుదీ రాయి. ఆయా కవితలకు ఆమె శీర్షికలు పెట్టిన విధానం అందరినీ ఇట్టే ఆకట్టుకు నేలా ఉండటం విశేషం.

'మనిషి సంపూర్ణమైన అల్పజీవి!
చెమ్మగిల్లని కన్నులాంటి ఎడారి భూమి!"

"తడిలేని మనసు గుహల్లోకి చొరబడి
తొలుచుకుంటూ పోవాల్సిందే నంటూ" "ప్రయాణం" కవితలో కవయిత్రి ప్రకటించిన భావాల్లో తాత్త్విక తను చూడగలం.

నాన్న యొక్క ఔన్నత్యాన్ని చాటి చెబుతూ **'మా నాన్నే విశాల**

ప్రతులకు: అనిశెట్టి రజిత
1-1-226/2/1ప్రశాంత్‌నగర్ కాలనీ
ఫేజ్-II ఎన్ఐటి ఖాజీపేట
హనుమకొండ-506 004.
సెల్: 98494 82462

ప్రపంచం" కవితను తీర్చిదిద్దారు.

నాన్నను చూసి మానవ సంస్కారం
అలవర్చుకున్నాం..
నాన్న పల్ల సమాజాన్ని పరిచయం చేసుకున్నాం
ఆడపిల్లలమైన మేము స్వేచ్ఛగా
రెక్కలల్లార్చి విహంగించాం
నాన్న ప్రజాస్వామికత వల్ల
నిశ్చింతగా నియమ బద్ధంగా ఎదిగామని నాన్నను ఉన్నతంగ ఆవిష్కరించారు.

బతుకు వ్యవసాయంలో కాష్టాలతో
అలంకృతులైన మా నాన్న
నిఖార్సైన కార్మికుడు కర్షకుడూ!

అంటూ కొనసాగించిన తీరు బాగుంది. ఊరంటే ఉట్టి మట్టికాదని తేల్చి చెబుతూ **"ఊరు బంధం"** కవితను రూపుదిద్దారు. కవయిత్రికి ఊరు పట్ల ఉన్న మమకారం.. అభిమానం బం ధాన్ని అనుబంధాన్ని.. అడు గడుగునా చూస్తాం.

ఊరంటే..
మౌఖిక కథన కావ్యాల గుమ్మి!
పాలగోకులు పంచే అమ్మి! అని ప్రకటించడం బాగుంది.

ఊరు ఆప్యాయతలు పొంగే అవ్వ!
ప్రాణాలు నిలిపే కమ్మని బువ్వ!

అంటూ చక్కని ముగింపునిచ్చారు.

ఊరంటే ఉట్టిమట్టి కాదని
మట్టీ! మనిషీ! ఉత్పత్తి!
ఊరంటే జన జీవన తంత్రం!
సూర్యునితో కలెదిగ్గే శ్రమ యంత్రమని తేల్చి చెప్పారు.
నిరసనా ధిక్కారం నిండా
నిబడీకృతమైన మనిషిని
నడుస్తూ నడుస్తూ వుంటాను
నేను నడకకే పర్యాయపదమవు తానంటూ "నడక చూస్తూనే ఉంటాను" కవిత ద్వారా డా॥ మాయా కృష్ణారావు (WALK) ప్రదర్శన చూసి రాసిన కవిత బాగుంది.

మౌనంలోంచి ఉబికే ఊహల ఊటలను **'మౌనంలోకి ప్రవహిస్తూ'** కవిత ద్వారా తెలియజెప్పారు.

మౌనంతో ప్రేమలో పడినప్పుడల్లా
నేనో నిశ్శబ్ద ప్రవాహంలా మారిపోతుంటాను అని ఆవిష్కరించారు.

ప్రపంచీకరణ నేపథ్యంలో పల్లెలు అల్లం కల్లం కావడంవల్ల.. పల్లెల జాడలు కనుమరుగవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని.. ఒకనాటి పల్లెలను గుర్తు చేసుకుంటూ.. పల్లెతో వున్న బంధాన్ని అనుబంధాన్ని.. అనుభూ తులను.. అనుభవాలను నెమరువేసు కుంటూ.. **'ఆ పల్లె జాడ ఏడ?"** కవితను రాశారు. చిన్నప్పుడు అల్లంత దూరాన ఊరిని చూసి గంతులేసుకుంట ఉరికే దృశ్యాలను.. కమ్మగా పెరటి కంకులను కాల్చిచ్చి మంచి చెడుల విచారించిన రోజుల ను.. అప్పుడే పిం డిన గుమ్మపాలను, ఎల్లిపాయె కారం ఉడుకు బువ్వను.. ఇంకా తాటిపండ్ల గుమగుమలు.. తాటికాయ గీరెల బండ్లాటలను ఇలా ఒక్కటేమిటి? బాల్య స్మృతులను అక్షరాల్లో బంధిం చారు. కవయిత్రికి పల్లెపై ఉన్న మక్కువను.. ఆవిష్కరిస్తూ చిన్నప్పటి ఆట, పాటలను, గుర్తు చేసుకున్నారు.

ఇదేంటి గిప్పుడు గా పల్లెలు వన్నె దప్పి మాసిపోయినాయని వాపోయారు. ఊల్లె మాన్సులు కానరాక సడీసప్పుడు లేక బావురు మంటున్నాయని తమ ఆవేదనను వ్యక్త పరిచారు. ఇలా గ్రామీణ జీవన చిత్రాన్ని ఈ కవితలో అందంగా దృశ్యమానం చేశారు.

"ఎచటికి పోతానీ కాలం?" కవితలో కవయిత్రి ప్రకటించిన భావా లు ఆలోచనాత్మకంగా కొలువుదీరాయి. కాల నియమాల్లేని కర్కశత్వాలకు.. దేహగాయాల సలపరింతలు మనిషి తనం తోడుంటే మందేది? అని ప్రశ్నించారు.

"నదిలా సాగాల్సిన జీవిం" కవితను

"అదేపనిగా మోగుతూ ప్రమాద ఘంటికలు
అనుభవాలు కల్లోలితమవుతూ ఆటలు
ఇప్పుడు నడుస్తున్న తెంపరి కాలం
నడుస్తున్న మరుగుజ్జు నేనూ
నదిలా సాగని జీవితాన్ని
సగం సగం చించుకున్న అసమర్థులం" అంటూ ఎత్తుకున్న తీరు బాగుంది.

రాస్తూ రాస్తుండగానే నా
కావ్యం అపహరణకు గురయ్యింది
అలుక్కుపోయిన అక్షరాలు
కనిపించకుండా ఎలబారిపోయాయి అంటూ **"రాయబడని కవిత్వం"** కవి తను ప్రారంభించడంలో కవయిత్రి ప్రతిభ ను ప్రశంసించకుండా ఉండలేము.

పాటను రక్తసిక్తం చేసారెవరో
బంధించి బాధించే కుట్ర చేస్తున్నరెవరో
పాటంటే నిరంతర భావ విస్ఫోటనం!
అంతరించని ఆశయ జ్వలనం అంటూ పాట యొక్క ప్రాశస్త్యాన్ని **"గాయపడిన పాట"** కవితలో చక్కగా తెలియజెప్పారు.

తనలోంచి తాను వేరైన విచిత్రాన్ని **"ఇంతేనా?"** కవితలో ఆవిష్కరించారు. మసక బారుతున్న మానవ సంబంధాలను ప్రస్తావిస్తూ..

సంబంధాలన్నీ అశాశ్వతం!
టికానాల్లేని అగమ్యాలకు
చల్ అకేలా వలసలు
తప్పిపోయిన బతుకులు? అంటూ వ్యాఖ్యానించారు.

దిక్కులు దిశలు దారులు తెలియకుండా
నాలోకి నేను ఇంకిపోయిన దిగంబరత్వం
రెక్కల ముద్రతో ముడుచుకున్న నిరాకారాన్ని
ఎగిరిపో! ఇక శూన్యంలో కసి విసిరేయాలని అంటూ కవయిత్రి రజిత గారు **"కాలం కాన్వాస్ మీద"** కవితకు ఆలోచనాత్మక ముగింపునిచ్చారు.

చిన్నారి శ్రీహిత దుర్మరణం, సందర్భంగా రాసిన కవితలు ఆర్ద్రంగా ఉన్నాయి.

బిగదీసుకున్న నిశ్శబ్దాన్ని తరిమేస్తూ

పలకరించుకుందాం రండి!. మాటే జీవన మంత్రం సుమండి! మాటలు అన్నింటికీ మందు నమ్మండి అంటూ 'మాట్లాడుకుం దాం.. రండి!' కవితలో మాటల గొప్పదనాన్ని వివరించారు.

'పితృస్వామ్యం' కవిత ద్వారా ఆడపిల్ల అస్తిత్వాన్ని.. **'రెండో సగానివి"** కవితలో.. ఆడపిల్లా! నీ జననం నిత్యం ఒక సవాల్ అంటూ ఆడపిల్లల కష్టాలను ఏకరువు పెట్టారు.

'అంతర్గానం' కవితలో

నేనిప్పుడు నా మనోదేహాల బూజుల్ని
దులపరించుకుని మనిషిని కావాలి
కవినై గాయకినై శిల్పినై కొత్తగా
నవజాత శిశువులా ఆవిష్కృతం కావాలని ఆకాంక్షించారు. ఈ కవితలో ప్రతి పంక్తీ కవితాత్మక ంగా.. భావస్ఫోరకంగా. స్వాభిమాన కేతనాన్ని ఎగురవేసింది. ఇలా ఈ సంపుటిలో అనేక కవితా పంక్తులు ఉదహరించడానికి యోగ్యంగా ఉన్నాయి. పీడితుల పక్షాన నిలవాన్న సంకల్పంతో కవయిత్రి రజితగారు రాసిన కవితలన్నీ బాగున్నాయి.

'రాళ్లూ చిగురిస్తాయి' కవిత్వం ఆవిష్కరణ

'రాళ్ళూ చిగురిస్తాయి' పుస్తకావిష్కరణలో గుదిబండి వెంకటరెడ్డి, వై. రామకృష్ణారావు, బైస దేవదాసు, పొత్తూరి జయలక్ష్మి, పొత్తూరి సుబ్బారావు, ఆవిష్కర్త డా॥కె.వి.రమణాచారి, పెద్దూరి వెంకటదాసు.

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొత్తూరి సుబ్బారావు రచించిన 'రాళ్లూ చిగురిస్తాయి' కవిత్వం ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా॥కె.వి. రమణాచారి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. పొత్తూరి సుబ్బారావు రచించిన ప్రతి కవితనీ.. ఓ వైవిధ్యంతో రచించారన్నారు. ఏ అంశం మీదనైనా అలవోకగా కవితాధార కురిపించగల శక్తి, నేర్పు పుష్కలంగా వుండటవే కాక, నిరంతరం తమ కవితలతో పాఠకులను ఆలోచించపజేయగల సృజనశీలి సుబ్బారావు అన్నారు. సాహితీకిరణం మాసపత్రిక సంపాదకులుగా ఎంతో మంది యువ రచయితలకు, రచనలను తమ పత్రిక ద్వారా ప్రోత్సాహం కల్పిస్తూ వారి భవితకు పునాదిగా, రచయిత పరిచయం చేయడం అభినందనీయమన్నారు. నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో కవి పెద్దూరి వెంకటదాసు నిర్వహణలో "దసరా సరదాలు' కవి సమ్మేళనంలో మౌనశ్రీ మల్లిక్, గజవెళ్ళి, రఘుశ్రీ, లలితావాణి, సుజాత, బాల గంగాధరయ్య, ఆకెళ్ళ వేంకట సుబ్బలక్ష్మి, పి. రెడ్డమ్మ, బి. రాంచందర్‌రావు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు గుదిబండి వెంకటరెడ్డి అతిథులను సత్కరించగా, పొత్తూరి జయలక్ష్మి వందన సమర్పణ చేశారు.

పొత్తూరి సుబ్బారావు దంపతులను సత్కరిస్తున్న అతిథులు.

నీవు సల్లగుండాలె
(వచన కథా కావ్యం-39)

వయసు పేదరికాన్నెరుగదు !
మనసు కట్టుబాట్ల నెరుగదు!
ప్రేమ కులమతాల నెరుగదు... కదా!
ఇది తరతరాల చరిత్ర !

కుటుంబం- సమాజం - కులం - మతం...
వీటన్నిటినీ ప్రేమ తృణీకరిస్తుంది!
ఆకర్షణతో మొదలై
ఆత్మార్పణ దాకా పయనిస్తుంది !
తరగతిలో పాఠం చెప్పినంత తేలికగా
సభలో ఉపన్యసించినంత సులువుగా
మార్పు సాధ్యంకాదు!
కులాల గోడలు దాటి,
మతాల హద్దులు చెరిపేసి,
కృష్ణ - చైతన్య ఒక్కటయ్యారు!
మనసులు ఇచ్చిపుచ్చుకున్నారు.
శారీరకంగా ఏకమయ్యేందుకు సిద్ధమయ్యారు!
కుల పెద్దలకు తెలవక ముందే,
మత సంఘర్షణ తలెత్తక ముందే
కుటుంబ సభ్యులు ఈ సమస్యకు
ఓ పరిష్కారం కనుక్కున్నారు
రెండు కుటుంబాలు.
ఒకరికి తెలవకుండా ఇంకొకరు
తీసుకున్న నిర్ణయం ఒక్కటే!

ఆ ప్రేమ పక్షులను పడగొట్టడం!
ఒక్క పక్షిని పడగొట్టినందుకే వాల్మీకి హృదయం కరిగి
రామాయణ మహాకావ్యమైంది.
అది ఇపుడెన్ని పక్షులను పడగొట్టినా,ప్రేమాయణ్యాలు
మనుషులను కరిగించలేక పోతున్నాయి.
ఇది కలి !
కుటుంబ పెద్దల ఆలోచనలు
సరయు చెవిని సోకినయ్ !
రెండు కుటుంబాలను వేర్వేరుగా కలుసుకున్నది!
ఇద్దరిదీ దుఃఖమే!
కులంలో తలదించుకోవడం కంటే
బిడ్డల తల తీసెయ్యడమే
పరిష్కారం! అదే అంతిమ తీర్పు !

అది తల్లులను కదిలించింది...
కన్నీటి ప్రవాహమే.. వాళ్ళ సమాధానం !

ఒక్కసారి
ఆ తల్లుల స్థానంలో ఉండి ఆలోచించండి !
ప్రాణాలను పణంగా పెట్టి
పిల్లలకు జన్మనిచ్చిన త్యాగమూర్తులు!

తమ పేగును తెంపేస్తామంటే
జీవితాంతం చస్తూ బతకాలె కదా !
పిల్లలు చేసిన తప్పిదానికి
తల్లుల కెందుకు ఆజన్మాంత శిక్ష ? !
వాళ్ళను స్వేచ్ఛగా వెళ్ళనీయండి !

రెక్కలొచ్చిన పక్షులు.
ఎక్కడన్నా ఆనందంగా ఉంటాయి!
లేదంటే, బుద్ధి తెచ్చుకుంటాయి!
మీరు వాళ్ళను క్షమించ నవసరం లేదు!
కాలమే కనికరిస్తుంది!
నిన్నటిలాగ నేడు లేదు, రేపు ఉండదు !
ప్రాణాలు తీసేది పరువుకాదు!
మనుషులను విడదీసే కులం చేదు !
ప్రేమను గుర్తించలేని మతం విషపు పాదు!
ఈ మాటలు కొందరి కర్థమయినా,
కొందరికి కంటగింపుగా మారినై,
ఇంకొందరిని నిరుత్తరులను చేసేస్తే...
తల్లులు మాత్రం కన్నీటితో అంజలించి నారు !
ప్రతి నమస్కారం చేసింది సరయు
'అమ్మా ! ' మీరు నల్లగుండాలె'
అన్నాయి రెండు కన్నీటి చుక్కలు!

-దోరవేటి
సెల్:9866251679

ఆకాశవాణి విజయుడు-డా॥ నాగసూరి వేణుగోపాల్

పలు అవార్డులు అందుకున్న రచయిత, అధ్యయనశీలి, ఆకాశవాణి పూర్వ సంచాలకులు డా॥ నాగసూరి వేణుగోపాల్ కు 2023 డా జానమద్ది పురస్కారాన్ని సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ ఇటీవల ప్రకటించారు, ఈ అక్టోబర్ 29న అవార్డు ప్రదాన సందర్భంగా కవయిత్రి గీతా వెల్లంకి రాసిన అభినందనాత్మక వ్యాసం

రెండు తెలుగు రాష్ట్రాలకూ సంబంధించి ఒక విశిష్టమైన మీడియా జర్నలిస్టు మన మధ్యన ఉన్నారు – వారే డా॥నాగసూరి వేణుగోపాల్! " కాంపౌండ్ నుంచి ఆకాశవాణిని బయటకు లాగిన సృజనశీలి నాగసూరి!"

లడక్ ప్రాంతంలో సతీమణి హంసవర్ధినితో డా॥ నాగసూరి వేణుగోపాల్

అని విశాలాంధ్ర దినపత్రిక పూర్వసంపాదకులు సి. రాఘవాచారి ఇరవయ్యేళ్ల క్రితం నాగసూరి విజయవాడ నుంచి బదిలీ అయినప్పుడు అన్నారు! నాగసూరి ఆకాశవాణిలో వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే మరో పక్క తనకు అత్యంత ఇష్టమైన జర్నలిజాన్ని ప్రవృత్తిగా కొనసాగిస్తూ వచ్చారు. ఆయన ఐదు రాష్ట్రాల ఆకాశవాణి కేంద్రాలలో వివిధ స్థాయిల్లో రేడియో కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను మోస్తున్న సమయంలో చాలా రకాలైన విజ్ఞానదాయక కార్యక్రమాలను కూడా రూపొందించారు. కనుకనే తెలంగాణ రచయిత, ఆకాశవాణి పూర్వ అధికారి నక్కా సుధాకర్ రావు ఇలా రాశారు -- " Dr Nagasuri is the last link in the succession of the glorious literary and intellectual heritage and history of the yester years of All India Radio with titans like Joshua, Devalapally, Buchi Babu, Gopichand, Ravuri Bhardwaja, Gollapudi, Indraganti etc. "

గోవాలో మొదటి పోస్టింగ్ సమయంలో అక్కడి భాష కొద్దిగా ఇబ్బంది పెట్టినా తరువాత మదరాసు, తిరుపతి, కడప, అనంతపురం, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం వంటి కేంద్రాలలో వేణుగోపాల్ పేరెన్నిక గన్న కార్యక్రమాలను ఎన్నిటికో రూపశిల్పి! అందుకే ఆకాశవాణి శ్రోత, కవయిత్రి అవధానం అమృతవల్లి ఇలా ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు, "అడుగిడిన ప్రతి ప్రాంతంలో నాగసూరి తనదైన ముద్రలు వేస్తూ, సామాజిక చైతన్యానికి పెద్దపీట వేస్తూ; కళలు, విద్య, భాష, సంస్కృతి, ఆరోగ్యం, సామాజిక సమస్యలపై అనేక అరుదైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంతపు వారిని భాగస్వాములను చేస్తూ అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టి ఆయా ఆకాశవాణి కేంద్రాలకు గొప్ప కీర్తిని తెచ్చిపెట్టారు."

ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యంతో..

తొలిసారిగా కవిత తను పదవ తరగతి చదువుతున్న కాలంలో ఆంధ్ర పత్రిక దినపత్రిక లో అచ్చు కాగా వేమనవాదన పై ఆయన రాసిన వ్యాసం 1986 మార్చి 9 న ఆంధ్రప్రభ దినపత్రికలో వెలువడింది.

విజ్ఞాన దీపిక అనే శీర్షిక కింద ఆయన మొదటగా రాసిన వ్యాసం సోలార్ వాటర్ హీటర్ గురించి ఆంధ్రజ్యోతి దినపత్రికలో డిసెంబర్ 8, 1987 న ప్రచురితమయింది. మొదట అచ్చు అయిన కవిత,వ్యాసం నుండీ ఆయన రాసిన రైటప్స్ అన్నీ ఒక పద్ధతిగా జమ చేసుకుని పెట్టుకున్న క్షమశిక్షణ చూసి ఎవరైనా ఆశ్చర్యపోవలసినదే.

భౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ ఎం ఫిల్ పట్టాల తరువాత డిగ్రీ ప్రాతిపదికగా లభించిన ఉద్యోగంలో జీవన పోరాటాన్ని సాగిస్తూనే పట్టుదలతో యూ పి ఎస్ సి పరీక్ష నెగ్గి ఆకాశవాణి లోనే నేరుగా ఆఫీసర్ పోస్టు సాధించడం అనన్యసామాన్యం. "నాకు తెలిసినంతవరకు మా యూపీఎస్సీ బ్యాచ్ లో అత్యంత ప్రతిభాశాలి నాగసూరి." అని దూరదర్శన్ మాజీ డైరెక్టర్ ఎన్వి హనుమంతరావు 2021 జనవరిలో లో నాగసూరి పదవీవిరమణ చేసినప్పుడు ఫేస్బుక్ లో రాశారు!

ప్రఖ్యాత జర్నలిస్ట్ లు తాపీ ధర్మారావు, నార్ల వెంకటేశ్వరరావు, విద్వాన్ విశ్వం, తిరుమల రామచంద్ర లాంటి వారి స్ఫూర్తితో జర్నలిజం అంటే మరింత ఇష్టం పెరిగిందని చెబుతారు.

వేణుగోపాల్ రచనా వైవిధ్యం ఎలా ఉంటుందంటే, **'సైన్స్– మూఢనమ్మకాలు'** అనే పుస్తకంతో 1998 లో మొదలై సామాజిక, చారిత్రక, సాహిత్య, పత్రికారంగానికి సంబంధించిన రచనలు, వార్తామాధ్యమాల గురించి, పత్రికా సంపాదకీయాల గురించి సంపాదకత్వం వహించిన పుస్తకాలు, మీడియా గురించి రాసిన మీడియా స్కాన్, మీడియా వాచ్, మీడియా నాడి లాంటి రచనలు దాకా 75 పుస్తకాలు పాతికేళ్ళ లో వచ్చాయి. 'వేణునాదం' అనే స్వీయ జీవనావలోకనం, రాబోతున్న 'సిగ్నేచర్ ట్యూన్' అనే మరో ఇన్నర్ వ్యూ, తాపీ ధర్మారావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గురించి ఇతరులతో కలిసి సంపాదక త్వం వహించిన రచనలు, చలన చిత్రపోకడలపై విశ్లేషించిన అల్లాఉద్దీన్ సినిమాద్భుతం, టీవీ ప్రోగ్రాముల ఆధారంగా నిర్వహించిన కాలమ్స్ ఆంధ్రభూమిలో టీవీక్షణం, వార్త ఆదివారం అనుబంధంలో టీవీంద్ర జాలం, జర్నలిజం, సాహిత్యం మీద రచనలు, ఇవన్నీ కాక గాంధీజీ మీద వేణుగోపాల్ చేసిన కృషి అనితర సాధ్యం! అమరజీవి బలిదానం లాంటి పొట్టి శ్రీరాములు పోరాటగా థ, టెలివిజన్ రంగం, పర్యావరణం మీద.... ఇలా సాగుతుంది. పాపులర్ సైన్స్ మీదనే దాదాపుగా పాతిక పుస్తకాలు వెలువరిచారంటే మాటలు కాదు. ఇంత విభిన్నమైన సబ్జెక్టుల మీద ఇంత విస్తృతంగా రాసిన మరో రచయిత లేరనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు.

డా॥నాగసూరి తల్లిదండ్రులు సంజీవయ్య, గౌరమ్మ

ఎవరివైనా సరే బాల్యం, చదువు విషయానికొస్తే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల జ్ఞాపకాలే గొప్పవి అని నాగసూరి అంటారు. అలాగే విలువల విషయంలో ఉన్నతంగా నిలిచే వారసత్వాన్ని ఆయన పుణికి పుచ్చుకున్నారు. కాళీపట్నం రామారావు మాస్టారు తన భుజం తట్టి ఇచ్చిన ప్రోత్సాహం ఎందరో సీనియర్ రచయితలకూ, సీనియర్ పాత్రికేయులకూ మార్గదర్శకం కావాలని వేణుగోపాల్ గారు ఆకాంక్షిస్తుంటారు. పలు రంగాలలో తాళవృక్ష పరిమాణంలో ఉండిన మహామ హుల సాహచర్యం లభించడం అదృష్టం అని అంటారు. వేణునాదం నెమరువేసిన ఎన్నో జ్ఞాపకాల రాగాలు విని తీరవలసినవే!

తన వృత్తిపరమైన బదిలీలు ఆయా సామాజిక వాతావరణాలను అధ్యయనం చేయడానికి ఎంతో తోడ్పడిందంటారు. 'మదరాసు బదుకులు' లో పొందుపరచిన కథలు దానికొక ఉదాహరణ. ఒక రచయితగానే కాకుండా సంకలన కర్తగా కూడా ఆయన పాత్ర ఊహించడానికి వీల్లేనట్లుగా వ్యూహవంతంగా ఉంటుంది. యద్దనపూడి సులోచనారాణి మీద రాబోయే సంకలనం దానికి మంచి ఎగ్జాంపుల్.

నాగసూరి వేణుగోపాల్ కి లభించిన అవార్డులుః 2018 లో లేపాక్షి లైఫ్ అఛీవ్‌మెంట్ అవార్డు, 2019లో ఆకాశవాణి ఎక్సలెన్స్ అవార్డు, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ద్వారా గిడుగు రామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకుని పొందిన తెలుగు భాషా విశిష్ట పురస్కారం, మల్లాది సూరిబాబు స్మారక పురస్కారం, జమ్మి శకుంతల మెమోరియల్ అవార్డు, 2010లో ఆయన పొందిన కీర్తి పురస్కారం.. ఇంకా ఇతర ముఖ్యమైన పురస్కారాలతోపాటుగా తన తల్లిదండ్రుల పేరిట తెలుగు యూనివర్సిటీలో నెలకొల్పిన కీర్తి పురస్కారం ఏటా అర్హులైన వారికి అందజేస్తున్నారు.

మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం వంటి మహోన్నత దార్శనికుల ఆలోచనాసరళిని మరింత సులువైన తన రాత ద్వారా మనకు అందించే యత్నం నాగసూరి ఎప్పటికీ చేస్తూనే ఉంటారు.

ఆయన కలం ఆగకుండా నిరంతరం అవిచ్ఛిన్న అక్షరాలను వెలువరిస్తూ సాగిపోతూనే ఉండాలి!



– గీతా వెల్లంకి
9989708800

అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వికారాబాద్ వారం వారం నిర్వహిస్తున్న వాట్సప్ కవిసమ్మేళనంలో భాగంగా ఈ వారం 'విజయదశమి' వచ్చిన కవితల్లో మేలైనవి కొన్ని..
–కమలేశ్– నిర్వాహకులు, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక కార్యవర్గ సభ్యులు.
–దోరవేటి, అనంత వ్యవస్థాపకులు

దుర్గాదేవి

శంభుని రాణివి ; అంబుజ నేత్రవు
కరుణాంతరంగవు కమల నయని
రాక్షస సంహార రణచండి సమరాగ్ని
క్షాత్రవ ప్రోతస్సు కాంతులీన
శస్త్రాస్త్ర భీకర శౌర్యాకృత కరాల
శోభిల్లు విఖ్యాత శ్రుత సుకీర్త
గంభీర గర్జిత ఘన వీరవిక్రమ
జయసింహ వాహినీ జనని కొలుతు.

విజయ శంఖపు నాద సుజనాళి రక్షింప
కదలివచ్చినట్టి కల్పవల్లి
పుత్రసౌఖ్యకాంక్ష పూర్ణాశయాకృత
పూజ్యమాతృమూర్తి పూజజేతు.

దుష్టుల చేష్టల దునుమాడు ఖడ్గము
నీహస్త శోభయౌ నిర్మలాంబ
రాక్షస తతులను రాల్చెడి విల్లుని
దాల్చిన దేవతా ! ధర్మదీప్తి
శిష్టుల గావగ శక్తియౌ చక్రము
నీ కరమ్మున వెల్గు నీరజ ముఖి
సాధుల సంతుల బాధల దీర్చగ
భాసిల్లు శూలపు భాగ్యదాత్రి.

సర్వభక్తజనుల సౌఖ్యాను రక్తుల
కండనిలుచు తల్లి మెండుమమత
ఛత్రమగుచుమమ్ము, ధాత్రిని పాలించు
మనము నెరిగి కాచు మాన్యమూర్తి

–ఆకుల మల్లికార్జున్
7416067335



మా దసరా

కొత్త అంగీ
కొత్త లాగూ వేసుకుని
చేతి రుమాలునే టై గా కట్టుకుని
నున్నగా తలదువ్వుకుని
పౌడరద్దుకుని
నీటుగా చిన్న శోభన్ బాబు లా
తయారై
రెండు జేబుల్లో బంగారం నింపుకుని
అప్ప ముందర రెండు చేతులూ
నడుంపై పెట్టుకుని నిలబడితే
ఆయన ప్రేమగా నవ్వుతూ
ఆశీర్వదిస్తుంటే ఈ ప్రపంచాన్ని
గెలిచినట్లుగా వుండేది.
మా ఆరుగురికి కొత్త బట్టలు
తేనీకె అప్ప ఎన్ని నవ్వుల్ని
వాయిదా వేయాల్సివచ్చేదో
ఎన్ని చెమట చుక్కల్ని
దనంగా కార్లాల్సి వచ్చేదో
అప్పుడర్థమయ్యేది కాదు.
పేదరికం ఎంత బాధాకరమో
దసరా చెప్పెది
నమ్మకం కంటే ఆశే ఎక్కువుండేది.

దసరా మణిపూసలు

విశేషాల పర్వమిది
విమలమైన పర్వమిది
వినువీధులు నిసదించిన
విజయదశమి పర్వమిది!

చెడును చెర్చివేయాలని
మంచిని స్థాపించాలని
విజయదశమి చాటిచెప్పు
సందేశం బిదియేనని!

ఒకరినొకరు కలుసుకొని
దేశహితము కోరుకొని
సాగుమనే జమ్మియాకు
ఆత్మీయత పంచుకొని!

ప్రేమ మీర జమ్మిచెట్టి
ఐక్యమత్యము జూపెట్టి
అరిషడ్వర్గాల పొరను
వేయాలిక విసిరికొట్టి!

పాలపిట్ట జమ్మిచెట్టు
నవరాత్రుల దుర్గమెట్టు
తెలంగాణ సంస్కృతిని
తెల్పును బతుకమ్మగట్టు!

పండుగలూ పబ్బాలు
విజ్ఞానపు గంధాలు
లోక కళ్యాణముకై
ఉదయించే కిరణాలు!

–వడిచర్ల సత్యం
7989511543

ఇప్పుడు రోజూ కొత్త బట్టలు కొనగలిగినా అప్పటి ఆనందం లేదు. ఇప్పుడు దసరాకి అప్ప కు కొత్త బట్టలు తేవాలని, ఆయన ముఖంలో సంతోషం చూడాలని వున్నది. కానీ ఆ కోరిక తీరదు. ఎందుకంటే అప్ప దేవుడై ఫోటో లో కూర్చుని చూస్తున్నాడు. మేము కొత్త బట్టలు వేసుకునేది.

–అవుసలి వీరబ్రహ్మం

అలయ్ బలయ్

ఆ.వె :
ఉదయ మందు లేచి ముదమార భోంచేసి
క్రొత్త వస్త్రములను కూర్మి గట్టి
గుడికి వెళ్లి మ్రొక్కి కోర్కెలన్నియు జెప్పి
మళ్ళి దసర వరకు మార్పు గోరి.

ఆ.వె:
మేకపోతు కూర శాకమ్ము వండియు
విందు జేసికొనెరు మందు జేర్చి
ఆడపడుచు,బావ నల్లుల్లు వచ్చెడి
దసర పండు గంత తన్మయమున.

తే.గీ :
ఊరు పూరంత వనముకు జేరు కొనియు
కొమ్మ కొమ్మను జూచుచు నిమ్మలముగ
పాల పిట్టను కనగను పరవశించి
యిల్లు జేరేరు నభినంద నల్లు దెలిపి.

కం:
నూతన వస్త్రాధారణ
ప్రీతిగ మిత్రులను గూడి ప్రియభాషణతో
రీతిగ జమ్మిని బెట్టుచు
ప్రాతక్కాలమ్ము నాడు పండుగ దినమున్!

కం:
జమ్మికి పూజలు చేసిన
నిమ్మహిలో భోగభాగ్య మిచ్చును జయమున్!

చిన్ననాటి మధురమైన దసరా

పదిరోజులు కమ్మని పాటలతో
అందమైన ఆటలతో
అనంత ఆకాశమే హద్దుగా
సంతోషాల హరివిల్లును
పూయించేది దసరా

జనం జాతరగా జమ్మిచెట్టు దగ్గరికీ
డప్పువాయిద్యాల నడుమ చేరి
ఆకులను తెంపి అందరికిచ్చి
అలాయి బలాయి చెప్పి చేరేనింటికి

జమ్మి ఆకులను అమ్మ నాన్నలకిచ్చీ
తీసుకునే ఆశీర్వాదం
ఆకాశాన్నంటించేది నాకు
నాయనమ్మ కాళ్ళకు దండంబెడితే
నాతో ఎన్ని సంతోషాలు
నడుస్తున్నాయో అనిపించేది.

ఊరంతా కలిసిమెలిసి
జమ్మి చేతులతో
మంచి మనసులతో
చిమ్మెడి యానందముతో
కమ్మని కోర్కలను దీర్చి కాచును దుర్గా!

ఆ.వె:
ఆట పాట తోని యలరించి వీధులన్!
చెప్పు చుండ్రు శుభము నొప్పు గాను
అలయి బలయి ప్రీతి యాలింగనము జేసి
పగను మరచి కలిసె పండు గిదియె

ఆ.వే:
కూర్మితోడ జేరి కోలాట మాడుచు
వేడ్క మీర యువత వీధు లందు
యమ్మ లక్క లంత చెమ్మచెక్కలనాడి
పరవశించు చంద్రు పల్లె లందు.

తే.గీ:
విజయ మివ్వాలి నన్నింట విజయ దశమి
యాయురారోగ్యమైశ్వర్య మనవరతము
సద్గుణమ్ములు సహనమ్ము సంతసమ్ము
యన్ని శుభములు నిచ్చును నమ్మ దుర్గ.

కం:
శుభమగు దసరా పండుగ
అభివృద్ధి నొసంగ వలయు నన్నిట మనకున్!
లభియించ వలయు కీర్తియు
నిభవరదుడు,
శాంతి సౌఖ్య మిచ్చును ధరలో!

–మహ్మద్ షరీఫ్
-9866560527

కళియ తిరగుతుంటే
పెద్దవారి ఆశీస్సులే
మెలిమి బంగారమై మెరిసిపోతుంది ఊరు.

సాగరంలో సురగలాగా
ఆకాశంలో హరివిల్లు లాగా
ఆనందానికి అవధులు లేని
నాటి రోజులు
కలిగించేను కరిగిపోని
మధురస్మృతులుగా.

దసరా అంటే ఆత్మీయుల భరోసా
మాలొగిలిలో కలిగించేటి
మధురస్మృతులతో
చేరిగిపోని తీయ్యని జ్ఞాపకాల ఆసరా...

ఆనాడు ఆ అనుభూతులు
మరిచి పోని మధురస్మృతులు
అనుభవస్తే తప్ప అనుభవం రానిది
ఇప్పటి తరానికి ఇవన్నీ
ఎన్నటికీ తెలియరానివి

–కే. రెడ్యా రాథోడ్
9441365303

విజయ దశమి

ఆ.వె
పాలపిట్ట జూడ పరుగున వెళ్లితి
పొలము లోన జూసి పొంగి పోతి
శుభము లె న్నొ కలుగు చూడసక్కని పిట్ట
వెళ్లి చూడ రయ్య వేగిరముగజ

ఆ.వె
ఆదిశక్తి వమ్మ ! ఆదుకో మాతల్లి !
కష్ట ములను బాపి కావు మమ్మ
నిత్య పూజ జేతు నిన్నుమరువ కుండ
కరుణ జూప వమ్మ కనకదుర్గ.

ఆ.వె
ఆయుధముల దాచె యజ్ఞాత మును బోప
జమ్మిచెట్టు లోన చక్కగాను
విజయదశమి నాడు వేగురటకు జేరి
పూజ జేసినారు పుణ్య మదియె.

ఆ.వె
విజయ దశమి నాడు విజయాలు కలుగంగ
మంచి పనిని జేసి మసలు కొమ్ము
ఫలిత మొందగలవు పనులలో నీవింక
చండి దయను
జూపు చక్కగాను.

–బండి మల్లికార్జున్
వికారాబాద్

జమ్మి బంగారం

పచ్చపచ్చని రూపంతో
పసిడి వన్నెల లోకంతో
ఆస్తులు లేకపోయిన ఆప్యాయంగా
పలకరించేది దసరా
ఆప్తుల ఆనందాన్ని కోరుకుంటూ
సుఖదుఃఖాలలో తోడుంటూ
రక్ష రక్ష అంటూ
ప్రతిఇంటి ఆడకూతురుకు
మనోధైర్యాన్ని నింపేది దసరా
పిల్లల చదువులు సక్కగా సాగాలంటూ
యువత పెడదారి మాని
మంచి దారుల్లో నడవాలంటూ
ప్రపంచం సుభిక్షంగా ఉండాలని
మొక్కేది దసరాప
ముస్తాబైన జమ్మి చెట్టును
ముద్దుగా పూజించి
జమ్మి ఆకును బంగారంగా భావించి
అలయ్ బలయ్ తో
చిన్న పెద్ద తేడా లేకుండా
అందరికీ ఆప్యాయత పంచేది దసరా.
ఈ ఆనందాల దసరా
మీ ఇంట సరదాలు పంచాలని
సరాగాలు పాడాలని
అక్షరాల జమ్మి ఆకులను
పంచుతున్నాను.

–జోరు.పవిత్ర క్రిష్ణ

జమ్మాకు

మొఖానికి రంగులు పూసుకోని కాలంలో
గొప్ప జీవిత కథలు ఉండేవని
మా తాత ఎంకయ్య చెప్పుండే
ఇప్పుడు మొఖానికి,మనసుకు
రంగులు పూసుకుని ఆడే నాటకంలో
ఏ పాత్రను ఎట్లా పోషిస్తున్నారో
మనసుకు బాణమై గుచ్చుకుంటుంది!.
ఇక్కడందరికీ విజయాలే కావాలి
ఓటమిని అంగీకరించని
దేహాల మధ్య బతుకుతున్నాం
ఎంతోమంది రాజులు ఓడిపోయినా
చివరకు కాలం మాత్రం
జమ్మిచెట్టునే గెలిపించింది!.
ఈ రోజు జమ్మిపండగంటూ
తోటిఖాళ్ళకు జమ్మాకు పెట్టి
పాదాలకంటిన మంచిని
గుండెకు రాసుకోవాలని అమ్మ చెప్పుండే!.
పరాజయం తెలియని జమ్మిచెట్టు
బాణాలను దాసుకున్నట్లు
పచ్చని ఆలోచనల్ని
ఒక హృదయం నుండి
మరో హృదయంలోకి వొంపుకోవాలి!.
జీవితమన్నాక చెట్టుగా మొలకెత్తాలి
పలకరింపులు పూలు పూయాలి
నువ్వు నేను కలిసినప్పుడల్లా
ఎదను జమ్మాకు చేసి హత్తుకోవాలి!

–చిగురాల్ పల్లి ప్రసాద్
పరిగి

దసరా పండగ

చీకటి గుండెను చీల్చుకుంటూ
దసరా వచ్చిందయ్యా
చెడు పై విజయం సాధించి
విజయకేతన మెగరేసిందయ్యా
దసరా వచ్చిందయ్యా
సరదా తెచ్చిందయ్యా
మా ఊరంతా కలిసి
సంబరమే చేస్తారయ్యా
ఉద్యోగం రెక్కలు కట్టుక
ఎక్కడికో ఎగిరిన వాళ్లు
ఇళ్ళబాట పట్టారయ్య
ఊరికి ఎగిరొచ్చారయ్యా
అందరు కలిసే పండగ అంటూ
ఆనందంగా గడపాలంటూ
చిన్నలు పెద్దలు ఉత్సాహంగా,
జమ్మి ఆకులను పంచుకుంటూ
ఒకరినొకరు హత్తుకొంటూ
గతము లోని వైరం మరచే
ఘనతరమౌ ఈ దసరా
పాల పిట్టనన్వేషిస్తూ
కనబడితే సంతోషిస్తూ
పిండివంట లారగిస్తూ
గుండెనిండ సరదా నింపే
పండుగ కదరా దసరా...

–సదీదుద్దీన్ అన్సారీ
వికారాబాద్

దసరా

దసరా అంటే పిల్లలకు
సెలువులొస్తాయని సరదా
కన్నకూతురు కళ్ళముందుకొస్తదని
పెద్దమనుషులకు మరో సరదా
అమ్మానాన్నలను ఆప్యాయంగా పలకరిస్తూ
ఆడబిడ్డలకు అదో సరదా
గట్లకాడో చెట్లకాడో కోట్లాడిన
అన్నదమ్ములు జమ్మి తెచ్చిన సరదా
బుద్ధులు నేర్పే పెద్దరికానికి
పాదనమస్కారం నేర్పిన సరదా
తెలిసో తెలియక చేసిన పాపాలు
పాలపిట్టను చూస్తే పోవునని సరదాలు
కుల మతాల భేదం లేక
ఒకరితో ఒకరు
అలయ్ బలయ్ ల సరదా
కొత్త బట్టలు కోరిన పిండి వంటలు
ఊరంతా బతుకమ్మ కోలాటాల సరదా
ఇన్ని సరదాలు వరద గోదారిలా
ఒక్కటైన వేళ సంబురాలతో సరదా
మూడు తరాలు ఒక్కటై
ఆనంద కేరింతల
సంతోషాల దసరా సంబురాలు.
భక్తిని ప్రేమను ఆప్యాయతను
అందమైన అనుభూతులను పంచిపెట్టే
నిండు పున్నమి మా దసరా పండగా.
మా జీవితాలలో నాటి
అపజయాలు అడుగంటి పోగా
నేటితో విజయ దశమి గా
విరాజిల్లుతోంది

–వంశీరాజ్
తాండూర్

కాళ్ళు చేతులకు నీళ్లివ్వండి..

దసరాకని పట్నం నుంచొచ్చిన
కొడుకు కోడలూ, మన్మండ్లను
చూడగానే ప్రాణాలు లేచొచ్చినవి
పల్లె వీడని వృద్ధ దంపతులకు.
అరుగులో కల చేదుడు బాయిదగ్గర
"ఆ...ఆ...కాళ్ళు
చేతులకు నీళ్లివ్వండి..." అంటూ
లోపలికెళ్ళుతూ, పాలేరును
పురమాయించి ..
ఇంతలో పట్నం పాప, తల్లితో...
"మమ్మీ మమ్మీ ఈ పల్లెటూళ్ళో
దాహమేస్తే కాళ్ళు చేతులతో
నీళ్ళెలా తాగుతారు? నోరుతో కదా...?"
తెరిచిన నోరు మూయకుండా
పాలేరు వంతయ్యింది...
మునిగిపోయిన
బొక్కేనను గమనించకుండా...!

–జోషీ శ్రీనివాస రావు,
9396988055.

విజయదశమి గేయం

పల్లవి: –
అమ్మాదుర్గమ్మా!
ఓ తల్లీదుర్గమ్మా!
ఆపదలందూ
మమ్మూ ఆదుకొనగ
రావమ్మా!
రోజుకొక్క రూపానా
నీ దరిశన
భాగ్యమీయ
నవరాత్రి ఉత్సవాల నిను
గొలిచి
పూజిస్తిమి ॥అమ్మా॥
చరణం:
దసరా పండుగ యనగా
సరదాగ ఆడిపాడి
తీరొక్క వంటలతో
నైవేద్యం బెట్టంగ
ఆయుధ పూజలు జేసి
మదిదలచి నిను వేడగ
దయతో మమ్మందరినీ
సల్లగ దీవించవమ్మ
॥అమ్మా॥
చరణం:
పాలపిట్ట దరిశనము
అతిపవిత్రమని తలచి
పొద్దుపొడుపు కాడినుంచి
అడివంతాదిరిగి చూసి
ఆ పక్షీ కనబడగా మేము
ఆనంద పడగ
ఏడాదంతా మాకిక ఏ గండం
రాదందుము ॥అమ్మా॥
చరణం:
కూటికి గతిలేకున్నా
కుతంత్రాలు మాకులేవు
జమ్మిచెట్టుకు మొక్కగ
జనజాతరగా కదిలి
అజయ్ బలయ్ ఆలింగన
ఆప్యాయత పంచుకొనగ
ఊరూరా ప్రతి యేటా
ఉత్సవంగ
జరుపుతాము ॥అమ్మా॥

–అప్పనలి ఆంజనేయులు

పర్యావరణ (ప్రకృతి) రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశ్వంలో జీవరాశుల మనుగడకు మూలాధారం అయిన భూమి, గాలి,నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాలను ప్రకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతౌల్యత లోపించి మానవ జీవనం అస్తవ్యస్తమౌతుంది. మానవాళి పలు విపత్తులకు గురౌతుంది . ప్రకృతి వాతావరణ పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అత్యంత అవసరం.

ఆధునికీకరణ 'పారిశ్రామికీకరణ పట్టణీకరణ' శీఘ్రంగా విస్తరిస్తున్న కార్పోటీకరణ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు ప్రకృతి విధ్వంసం దిశగా కొనసాగి పర్యావరణం పలు సవాళ్ళను ఎదుర్కొంటుంది .

ప్రకృతి విధ్వంసం

మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ప్రకృతి మీద ఆధిపత్యం సాదిస్తున్నాననే మాయలో పడి మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతి రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది అన్న వాస్తవాన్ని మరిచిపోవడం గమనార్హం.

"ప్రకృతి రక్షితే మానవ రక్షిత" అన్న సత్యాన్ని మరువ కూడదు.

మానవుడు చేసే చర్యలు భవిష్యత్ తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం శోచనీయం.

మానవ తప్పిదాలు పర్యావరణం

19వశతాబ్దం నుండి మానవ తప్పిదాల వల్ల ప్రకృతి విధ్వంసానికి గురౌతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాశి (జీవులు) ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి.



ప్రకృతికి భిన్నంగా నడిచే మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏపాపం ఎరుగని మూగజీవాలు భారీమూల్యం చెల్లించ వలసి వస్తుంది. మానవుడు సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతి మరియు జీవావరణ రంగాల్లో సాధించిన ప్రగతి దాని వల్ల కలిగిన మార్పులు మాత్రం ప్రకృతి స్వచ్ఛతకు ఉనికికి ముప్పుగా పరిణమించాయి. ఒక పక్క వ్యవసాయరంగంలో హరితవిప్లవం తర్వాత అధిక దిగుబడులు పెంచేందుకు అధిక ఉత్పాదకత పేరున విచ్చల

విడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు' క్రిమిసంహారక మందుల వాడకం ఎక్కువైంది. దీనివల్ల పంట దిగుబడి పెరిగింది కాని గాలి 'నీరు', నేల కలుషితమైనాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. .వ్యవసాయ రంగములో ఉపయోగిస్తున్న క్రిమిసంహారక మంధులు(అనేక వ్యాధులకు) రోగకారకాలు అవుతూ ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణ మించింది. మరోపక్క అతినీలలోహిత కిరణాల నుండి మానవులను కాపాడే "ఓజోన్ పొరలో" మానవాళి స్వార్థం వల్ల ఏర్పడిన రంధ్రాలు రాను రాను విస్తరిస్తున్నాయి.వీటికి తోడు పట్టణీకరణ 'పారిశ్రామిక విప్లవం జనాభా పెరుగుదల'– రియల్ ఎస్టేట్ వ్యాపారం 'అడవుల నరికివేత



సహజవనరుల విధ్వంసం మితి మీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయి.

కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధి పేరున భారీ ప్రాజెక్టులను కాలుష్యకారక పరిశ్రమలను స్తాపిస్తు పర్యావరణం జీవావరణం ప్రకృతి విధ్వంసానికి పాల్పడడం గమనార్హం. దీనివల్ల అనేక సంఖ్యలో వృక్ష జాతులు జంతు జాతులు అంతరించాయి. మరికొన్ని అంతరించి పోతున్న జాబితాలోకి చేరాయి.

ప్రకృతి రక్షణ తో సుస్తిరాభివృద్ధి

మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను ఉపయోగించుకోవాలి. తర్వాత తరానికి అంది ంచాలి. ప్రకృతి వనరులు తరత రాల వారసత్వ సంపద వాటిని రక్షించాలి. భావి తరాల కోసం వీటిని భద్రపరచాలి. విధ్వంసం చేయకూడదు. వనరులను అనుభవించె హక్కుమాత్రమే వుంది. సమస్త జీవకోటితో నిండిన ప్రకృతిని సమిష్టిగా పంచుకోవాలి.

గడచిన తరాలు ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకున్నారు.ప్రకృతి పర్యావరణాన్ని సంతులిన పద్ధతిలో ఉపయోగించారు.

ప్రకృతి భూమిని మాతగా ఆరాధన

భారతదేశములో ప్రకృతిని దేవతగా ఆరాధించే సంస్కృతి వుందన్న చారిత్రిక సత్యాన్ని మరిచి పోకూడదు .ఆధునికీకరణ పేరుమీద ప్రకృతి సహజవనరులను విచక్షణ రహితంగా అపరిమితంగా వినియోగిస్తూ పరిమితవనరులను కాలుష్యం చేస్తూ భావితరాల వారికి ఆర్థిక 'ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాం. వారసులకు సంపద ఇవ్వాలని పోటీ పడుతున్న సమాజంలో స్వచ్ఛత గల ప్రకృతి పర్యావరణాన్ని ఇవ్వాలన్న స్పృహ లోపించింది. సుస్థిరాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగించే దోరణిని సమాజం విడనాడాలి.

అటవీ క్షీణత పెరుగుతున్న కాలుష్యం

విచక్షణా రహితంగా అటవీ సంపదను ధ్వంసం చేయడం కొల్లగొట్టడంవల్ల 33శాతం వుండాల్సిన అడవులు నేడు దేశములో21 శాతానికిమించి లేవు.సగటున రోజుకు 333 ఎకరాల అటవీభూమి అదృశ్యమై పోతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి.విచక్షణ రహితంగా అటవీ సంపదను విధ్వంసం చేయటం వల్ల ప్రకృతి విపత్తులు 'అకాల వర్షాలు వరదలు వచ్చి అపార మైన' ఆస్తినష్టం ప్రాణ నష్టం సంభవిస్తుంది. మానవ చర్యల వల్ల గాలి కాలుష్యం అవుతుం ది.గాలి కాలుష్యం వల్ల ప్రతి యేటా 70లక్షల మంది మృత్యు వాత పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(చిఊా) తన నివేదికలో వెల్లడించింది. వరదలు'వానలవల్ల కలుషితమైన నీరుతాగి రోగాల బారిన పడి యేటా2లక్షల మంది చనిపోతున్నారని నీతిఆయోగ్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. వ్యవసాయ' పారిశ్రామిక రంగాల విస్తరన వల్ల 85 శాతం చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయింది.75 శాతం భూఉ పరితలం మార్పుకు లోనయ్యింది. .66 శాతం సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందన్న అధ్యయనాం శాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

ఆధునిక సౌకర్యాల పేరు మీద మానవుడు విలాస జీవితానికి అలవాటుపడి కాలుష్య కారకమైన వస్తువులను ఉపయోగిస్తూ పర్యావరణానికి హాని చేస్తున్నాడు.పారిశ్రామికీకరణ పట్టణీకరణ విస్తరణ ఫలితంగా వాతావరణ ములోకి అపరిమిత కర్భన ఉద్గారాలువిడిచి పెట్టడంవల్ల భూగోళం అగ్నిగోలంగ మారి"సిగ్నో భల్ వార్మింగ్ "కారణమై ఓజోన్ పొర క్షీణతకు మానవ చర్యలే ప్రత్యక్షంగా కారణం కావడం అంతే గాకుండా మనకు ఊపిరిని ఇచ్చేవాయువును కూడ కాలుష్య భరితం చేశాం.

పెరుగుతున్న వాయు నీరు కాలుష్యం

మనం పీల్చుకునే వాయువు కాలుష్య భరితమైయింది .

నదీ జలాలు కలుషితమై తాగునీటి కొరత ఏర్పడింది. పంటల దిగుబడిలో కీలక పాత్ర పోషించే తేనెటీగలు..ఊరపిచ్చుకలు అంతరించి పో టతున్నాయి .పంటల దిగుబడి తగ్గి



ఆహారోత్పత్తి కొరతఏర్పడి ఆహార విపత్తు ఏర్పడే ప్రమాదం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్' అనే అంతర్జాతీయ సంస్థ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యతులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉ ంటుందని హెచ్చరించింది. ప్రకృతి పర్యావర ణం పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం విధ్వంసం.

ఇలాగే కొనసాగితే ప్రపంచములోని ప్రతి నాలుగు జీవజాతుల్లో ఒకటి అంతరించిపోయే దశలో ఉన్నట్లు అబిప్రాయపడింది .

మానవుడు తన మేధస్సు ద్వారా అనేక పరిశోధనలు చేశాడు. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ద్వారా అనేక ఆవిష్కరణలు చేశాడు. ఆధునిక టెక్నాలజీ వల్ల ఎంతో ప్రగతి, పురోగతి అభివృద్ధి సాధించాడు.సాధించిన ప్రగతి ప్రకృతి పర్యావరణ వినాశన కరంగా పరిణమించింది. ప్రకృతిని రక్షించుకునే స్థితి రోజురోజుకు క్షీణిస్తుంది. దీనివల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి.ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.వరదలు

తుఫానులు, భూకంపాలు 'అగ్నిపర్వతాలు "సునామీ" లు మానవ జాతిని భయపెడుతున్నాయి ."కరోనా "లాంటి ప్రాణాంతక వైరస్‌లు సులువుగా విజృంభించి మానవ జాతిని మృత్యు కుహరంలోకి నెట్టినప్పటికి ప్రకృతి విధ్వంసాన్ని అదుపు చేయక పోవడం శోచనీయం.

ప్రకృతి ఉపద్రవాలు, మానవ దోషాలు ఒకదానికి ఒకటి తోడై ప్రపంచ మానవాళి నేడు భయం గుప్పెట్లో బతుకుతున్నారు. ప్రకృతి పర్యావరణ విధ్వంసాన్నిఆపాలి. సహజవనరుల సంరక్షణ ఉపయోగం గురించి అవగాహన కలిగించడానికి ప్రకృతి పరిరక్షణ పర్యావరణ పరిరక్షణ పద్ధతుల పట్ల ప్రజలకు అవగాహన చైతన్యము'శిక్షణా కార్యక్రమాలను సదస్సులను ఏర్పాటు చేస్తారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం చరిత్ర

ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్నిప్రతి యేటా జూన్ 5 నాడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. భూమికి కలుగుతున్న రక రకాల కాలుష్యాలను ఎలా తగ్గించాలో చర్చిస్తారు.

1972 లో తొలి సారి ప్రపంచ–పర్యావరణ దినోత్సవాన్ని ఐ'రా'సప్రకటించింది.××మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్ హోం వద్ద సదస్సు నిర్వహించింది 1974 లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. ఈ రోజు మాత్రమే ప్రపంచ దేశాలు భూమి పై ఎంతో ప్రేమను చూపిస్తాయి. భూమికి అత్యంత హాని చేస్తుంది మానవుడే.

పలు రకాల కాలుష్యాలు

ప్రపంచం లోని అనేక దేశాల ప్రభుత్వాలు రకరకాల కాలుష్యాలను సముద్రాల్లో కి పంపిస్తునాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు 'అధిక జనాభా. 'నేటికి తోడు బూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో పెరుగుతున్న ఎండలు దీనికి కారణం భూతాపమే

తెలంగాణలో 9 యేళ్ళుగా హరిత హారములో కోట్ల మొక్కలు నాటిన చల్లదనం రావటం లేదు దానికి కారణము వాయు కాలుస్యం పెరగడమే

బూమి పై ఉన్న అనేక రకాల జంతువులు ప్రాణులు అంతరిస్తున్నాయి. పక్షులు తేనె తీగలు పిచ్చుకలు తగ్గిపోవడం వల్ల ఆహార పంటల దిగుబడి తగ్గి కొరత ఏర్పడుతుంది. ఎరువులు పురుగు మందుల వినియోగం పెరగడం వల్ల భూమి సారవంతాన్ని కోల్పోయి బూమి నాశన మౌతుంది. సముద్ర జీవులను బతకనివ్వడం లేదు .

ప్రకృతి పర్యావరణ వేత్తలు ఆందోళన

ప్రభుత్వాలు మాటలే తప్ప చేతల్లో పర్యా వరణ రక్షణ కనిపించడం లేదని ప్రకృతి పర్యావరణ శాస్త్ర వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సంవత్సరం "ఓన్లీ ది ఎర్త్"(నీనిశ్రీఎ×× ×బిష్ఠవ వజీతీబిష్ఠ) అనే థీమ్ ఐ'రా'న ప్రకటించింది.మానవ జాతి జీవించడానికి ఉన్నది ఒకటే భూమి దీనికి ప్రత్యామ్నాయం లేదు.

భూమి నాశన మైతే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. ప్రభుత్వాలు 'పౌర సమాజం ధరిత్రీని రక్షించుకోవాలి.ధరిత్రీ రక్షణతో పర్యావరణ ప్రకృతి రక్షణ ప్రగతి పురోగతి సాధనకు సమిష్టిగా ఉద్యమించాలి.

పర్యావరణ (ప్రకృతి)రక్షణ పౌరసమాజం పాత్ర

1)చైతన్యవంత మైన పౌర సమాజం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు ఉద్యమించాలి .

2)ప్లాస్టిక్.వాడకాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్. బ్యాగుల స్థానములో జనుపనార సంచులు వాడేట్లు ప్రజలకు అగాహన కలిగించాలి. .3)వాయు కాలుష్యము తగ్గించటానికి వాహనాల వినియోగం తగ్గించాలి. సైకిళ్ల వినియోగం పెంచాలి.కాలినడకు ప్రాదాన్యత ఇవ్వాలి.వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గించాలి. .4) వ్యవసాయరంగంలో రసాయనిక ఎరువులవినియోగం తగ్గించాలి .సేంద్రీయ' ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. 5)పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి పవన శక్తి 'జలవిద్యుత్ ను అందు బాటులోకి తేవాలి . 6)పర్యావరణ ప్రకృతి పరిరక్షణకు "3ఆర్" రెడ్యూస్ (తగ్గించడం) తిరిగి వాడటం(రీయూజ్) పునరుద్ధరణ (రీసైక్లింగ్)వంటి పద్ధతులు మనిషి జీవితములో బాగం కావాలి.7) భూగర్భ జలాల పెంపుకు ప్రతి ఇంట ఇంకుడు గుంతలు ఏర్పాటు చెయ్యాలి. 8) ప్రతి గ్రామమంలో చెక్ డ్యాములు నిర్మించాలి "గోబర్ గ్యాస్ ప్లాంట్లను" ఏర్పాటు



చేయాలి. 9)అడవుల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలి. ప్రకృతి పర్యావరణ హితకరమైన చర్యలు చేపట్టాలి .

ప్రజల భాగస్వామ్యంతో ఎక్కువ మొక్కలు నాటాలి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టాలి. అటవీ భూములు దురాక్రమణకు గురి కాకుండా కాపాడాలి . సామాజిక అడవుల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలి. పెద్ద ఎత్తున సాగుతున్న చెట్ల నరికివేత అరికట్టాలి .ఒకచెట్టు నరికితే10చెట్లు పెంచే విదంగ నిర్బంధ చట్టాలను రూపొందించి అమలు చెయ్యాలి. భూమి కోతకు గురి కాకుండ చర్యలు తీసుకోవాలి.భూసారాన్ని రక్షించాలి చిత్తడి నేలల రక్షణ చర్యలు చేపట్టాలి. 10) జల కాలష్యాన్ని నివారించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. భూగర్భ జలాలను సంరక్షించు కోవాలి.

11)నేటి "కరోనా" విపత్తులో ప్రభుత్వాలు సహ జవనరుల వినియోగంపై ఉదాసీనతను విడనాడాలి. అభివృద్ధి'సంరక్షణ సామాజిక 'సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. "మహాత్మాగాంధీ చెప్పినట్లు "ప్రకృతి ప్రతి ఒక్కరిఅవసరాలను తీర్చ గలదు కాని

దురాశనుకాదు '"అనే మాటను గుర్తెరిగి ప్రకృతి పర్యావరణ సంరక్షణలో ప్రతివ్యక్తి భాగస్వామి కావాలి.భావి భారత భాగ్యోదయానికి పాటు పడాలి.

12)ప్రభుత్వం మీడియా ప్రసార సాధనాలు సహజవనరుల సంరక్షణతోనే సత్వరాభివృద్ధి సాధ్యమన్న విషయం సమాజంలో ప్రచారం చెయ్యాలి.

13)ప్రతి పౌరుడు ప్రకృతి పర్యావరణ సంరక్షణలో క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా భాగస్వామ్యం పొందాలి.

14)ప్రకృతి రక్షణవల్ల జీవకోటి మనగడ కొనసాగుతుంది .

పౌరులుగా ప్రకృతి పర్యావరణ సమతౌల్యత లోపించకుండ చూడటం మనందరి భాధ్యత .

ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి పరిరక్షణ కార్యాచరణ ప్రారంభమైంది . అంతర్జాతీయ సదస్సులు, జాతీయ సద్దస్సులు జరుగుతున్నాయి. అనేక చట్టాలు రూపొందించారు. జాతీయ 'అంతర్జాతీయ చట్టాలు రూపొందించారు. అమలు చేస్తున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం లేనిదే అనూహ్య మార్పులు రావు. 15)పర్యావరణ రక్షణ ప్రతి వ్యక్తి జీవన శైలిలో అంతర్భాగం కావాలి. 16)పాటశాల, కళాశాల, స్థాయిలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. యూనివర్సిటీ స్థాయిలో ప్రకృతి పర్యావ రణంపట్ల పరిశోధనకొరకునిధులు కేటాయించాలి. 17)గ్రామ మండల, మున్సిపాలిటి "మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో" పర్యావరణ ప్రకృతి రక్షణ అధికారులను" నియమించాలి .

ప్రకృతి రక్షణలో పౌర సమాజాన్ని భాగస్వాములను చెయ్యాలి. ప్రభుత్వం ప్రకృతి రక్షణకుకృషిచేసేవారికి ప్రకృతి మిత్ర అవార్డ్ ఇవ్వాలి..పరిసరాల పరిశుభ్రత 'చెట్లపెంపకం నీటి సంరక్షణ' నీటిని పొదుపుగా వాడుకోవడం 'ప్లాస్టిక్ లాంటి హానికారక ఉత్పతుల నిషేధం. పాఠశాలలో చదివే చిన్నారులకు ప్రకృతి రక్షణ పట్ల వివిధ పోటీలు నిర్వహించి వారికి ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రతి ఇల్లు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కేంద్రం కావాలి.

ఇంటి నుండే ప్రకృతి పరిరక్షణ ఉద్యమం ప్రారంభం కావాలి .స్వచ్ఛంద సంస్థలు: మహిళా సంఘాలు' యువజన సంఘాలు 'సామాజిక 'సాంస్కృతిక సంఘాలు సమిష్టిగా ప్రకృతి పరిరక్షణ ఉద్యమంలో బహుముఖ పాత్ర పోషించాలి.

"ప్రకృతి రక్షణే మానవాళి రక్షణ"అన్నది ఒక నినాదం కాకుండా జీవన విధానం కావాలి. భావితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని బహుమతిగా ఇద్దాం. ప్రకృతి పర్యావరణ రక్షణ మందరి కోసం భావి తరాల కోసం మనిషి మనుగడ కోసం. స్వచ్ఛబారత్' స్వస్త భారత్ సాధనకై సుస్తిరాభివృద్ధితో కూడిన స్వయం స్వమృద్ధ భారత్ నిర్మాణానికి పునరంకితమౌదాం

పర్యావరణం లేనిదే మనం లేము. ప్రకృతి లేనిదే మన అభివృధి లేదు వాటిని కాపాడుదాం. భూమిని పచ్చగా ఆరోగ్యంగా ఉ ంచుదామని ప్రతిజ్ఞ చేద్దాం

–నేదునూరి కనకయ్య
9440245771

కొలిమిని రాజేస్తున్నా!!

కూతవేటు దూరంలో
ఊరికి చివర పొలిమేర సందులో
సింధూరం తిలకం దిద్ది
కొలిమిని రాజేస్తున్నా!!...
కాలం ఊపిరితో ప్రకృతి ధర్మంతో
మానవ మనగడకోసం
బడుగు బతుకుల బాగుకోసం!!...
మానవీయతను నిలపటం కోసం!!..
అక్షరాలను సానబెట్టుచున్న
సంకల్పబలంతో సాగదీస్తున్న
ప్రజల బాగుకోసం బతుకు ప్రగతి కోసం!!.
అక్షరాన్ని
ఓ ఆయుధంగా చేయడానికి
భావాన్ని మరిగిస్తున్నా...
కష్టాల కొలిమిలోనే అక్షరాలకు సానబెట్టితేనే
నిజం నిప్పులై రాలుతుంటాయి!!.
నేలమీద పరుచుకున్న
అరాచకాన్ని కాల్చివేయడానికి...
అమానుషాన్ని కూల్చివేయడానికి..
వేధించేవారిని..బాధించేవారిని
బతుకులను కూల్చేవారిని...
తొలగించడానికి కావాలి ఒక ఆయుధం!!...
బొడ్రాయి దగ్గర బోర్డు పెట్టి
దళారుల గుండెలో దడ పుట్టిస్తా!!..
దండకారణ్యములో పదునైన పదాలతో
శక్తివంతమైన చైతన్యముతో
అక్షరాల జెండా పాతేస్తా!!...
చీకటిని చీల్చి ఉషస్సుకు ఉపిరిపోస్తా!!.
అడవిని దోపిడిచేసే అధములను
అణిచివేయడానికి..
సమాజం నడిబొడ్డున
అక్షరమై నిలబడతా!!..
దొంగవేషాలు..మోసాలు చేసేవారి
అవినీతిని,అన్యాయాన్ని
కనిపెట్టి పనిపడతా!!...
అక్షరాయుధాన్ని ఉపయోగిస్తా!!...
గురిచూసి గుండెపై నిలుపుతా!!...
నెత్తురును మండించి శక్తులను నిలబెట్టి
మరోచరిత్రకు ఊపిరిపోస్తా!!.
విరుచుకు పడుతున్న చీకటి తలలపై
పట్టపగ్గాలులేని
స్వార్థపు మనషుల అలలపై
అక్షరాలను ఎక్కుపెడతా!!
దురహంకారులపై..
సంఘవిద్రోహశక్తులపై..
భావ వేగమున అక్షరమై గర్జిస్తా!!.
దౌర్జన్యపు సుడిగాళ్లపై
అక్షరాల అగ్నివర్షం కురిపిస్తా!!...
స్వేచ్ఛమైన జీవితాలకు
అక్షరాల కంచె వేస్తా!!...
అక్షరాలనే కాపలపెడతా!!...
మార్పుకోసం మానవత్వపు
దీపం వెలిగిస్తా!!...

–అంబటి నారాయణ
9849326801

ఓ యువకుడా...

మంచి కోసం మమత కోసం
బాగు కోసం బాధ విముక్తి కోసం
నీ జ్ఞానం ఆయుధం కావాలి.
మన పల్లెల వృద్ధి కొరకు
మన ఇంటి వెలుగు కొరకు
కష్టాలూతీరేందుకు
విజయాలు చేరేందుకు
నీ ధైర్యం పట్టుదలతో
మెరిసిపోవాలి.
జీవితాన్ని ఒకసారి నువ్వే చూసుకో....
ఏ వైపు నీ గమనమో బేరీజు వేసుకో...
మత్తు ముందు చిత్తుగా ఓడుతున్నదెవరు
ప్రమాదాల అంచున నిలబడుతుందెవరు
కన్నవారి కన్నీళ్ళకు కారకులెవరు
చేతులారా
మన భవితను కాల్చుకునేదెవరు ?
చదువు ఎటూ పోతున్నది
పెద్దల మాటేమయ్యింది
మన ఇంటి సంస్కృతులు
గౌరవ మర్యాదలేవి
నోటి నుంచి
మంచి మాట ఎందుకు రావట్లేదు
బూతులే నాలుక నిండా ఎందుకు నిండింది నేడు
అలక్ష్యం ప్రతి పనిలో బలాదూర్ తిరుగుడేనా
వ్యాయామం ఓ యువకుడా మరిచిపోయావా.
తల్లిదండ్రుల ఆరోగ్యం తల్లిదండ్రుల ఆశయాలు
సమాజాన నిలబడేటి మంచి లక్ష్య గమనాలు
ఏమైపోయాయి ఎందుకు కరువయ్యాయి ?
అన్ని మత్తులకు నువ్వు ప్రయోగానివా
చెడు మార్గాలన్నీ నీకు చేరువైనయా
బాధ్యతనూ మరిచావా భారంగా తలిచావా
శారీరక శక్తి నీది బలహీనమవుతుందా
మత్తుల్లో మునిగిపోయి రోగ నిలయ మవుతుందా
తల్లిదండ్రులమాట నీకు భరించలేని దయ్యిందా
ఏ మో హం చుట్టుకుంది నేడు నిన్ను
నిజం తెలుసుకో యువత. క్రమశిక్షణ పెంచుకో
బలాదూర్ జీవితంలో వెలుగేది రాబోదు.
నిర్లక్ష్యం మానేసి భవితబాట మలుచుకో
ఆశయాలు సాధించగా పట్టుదలను పెంచుకో
యువత శక్తి దేశ శక్తి చైతన్యం
ప్రతి అడుగున
పెంచుకుంటు సాగిపో.

–సిరిసిల్లా గఫూర్ శిక్షక్
9849062038

ధరణితో దరి దొరకని రైతులు!

రాజుల కాలంలో రెవెన్యూ వ్యవస్థ ఎలా ఉ ండేదో... తెలియదు? కానీ, నిజాం పరిపాలన కాలంలో రెవెన్యూ వ్యవస్థను కాస్త, తీర్చిదిద్దారనే చెప్పాలి.

తెలంగాణను పరిపాలించిన నిజాం తెలం గాణలో గల భూములను మరట్వాడ సర్వే ద్వారా అన్ని భూములను సర్వే చేయించి, సర్వేనెంబర్స్ వేయించి, హద్దురాళ్ళు పాతించారు. మరట్వాడా సర్వే అంటే, ఇనుప గొలుసుతో కొలిచే వారు.

గజం చొప్పున లెక్క కట్టి, భూమిని కొలిచే వారు.

గజం అంటే రెండు మూరలు. ఒక ఎకరం అంటే 40 గుంటలు. అయితే సర్వే నిర్వహించి నప్పుడు గొలుసుతో ఆచివర, ఈ చివర మనుషులు పట్టుకొని లాగేటప్పుడు, గొలుసు కాస్త లూజ్ అవుతే... తక్కువగా, గట్టిగా లాగితే ఎక్కువగా వచ్చేది. అయితే అది కొలతల్లో కాస్త తేడా చూపించేది. ఒక ఎకరంలో కొన్ని గజాలు తక్కువ ఉంటే, మరికొన్ని చోట్ల ఎక్కువగా ఉండేది. అది తెలంగాణ ప్రాంతంలోనే జరిగింది.

ఆంధ్ర ప్రాంతంలో పుంగనూరు సర్వే ద్వా రా సర్వే చేయించి భూములు కొలిచి హద్దురాళ్ళు పాతారు. పుంగనూరు సర్వే అంటే టేప్ తో కొలిచేది. వారు అడుగులతో లెక్క కట్టేవారు. సెంటు, హెక్టర్ గా పిలిచేవారు. పుంగనూరు సర్వే వలన భూముల్లో ఎలాంటి ఎక్కువ, తక్కువ తేడాలు లేకుండా ఉన్నాయి. నేటికీ నిజాం రాజు సర్వే చేయించి, అద్దురాళ్ళు వేసిన సర్వే నెంబర్స్ తప్ప? నేటికీ తెలంగాణలో ఎలాంటి భూ సర్వే ఏ ప్రభుత్వం నిర్వహించలేదు? నిజాం రాజు నిర్వహించిన సర్వేలో ఎవరైతే భూములను సాగు చేసి కాస్తు చేసుకున్నారో, వారికి పట్టాలు వ్రాయించి ఇచ్చారు. కొందరికి ఇనాం భూములుగా పట్టా రాసి ఇచ్చా డు. బంజరు భూములను, పోడు భూములను, వేరు వేరు చేసి, అడవి భూములను వేరు చేసి హద్దురాళ్ళు పాతి ఉ ంచారు.

నిజాం కాలంలోనే అడవి భూముల రగడ ఎలా ఉండేదో? కొమరం భీం ద్వారా యావత్ ప్రపంచానికి తెలుసు! నేటికీ అది సమస్యగానే ఉండిపోయింది. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా? రెవెన్యూ వ్యవస్థను ఒక గాడిలో పెట్టలేకపోయింది. నిజాం రెవిన్యూ వ్యవస్థనే అమలుపరిచింది.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం బంజరు భూములను, పోడు భూములను దళితులకు, గిరి జనులకు పంచింది. పెద్ద పెద్ద చెరువు శిఖాలు కూడా వారికి పంచింది. కానీ,వారు వాటిని ఎప్పు డో అమ్మేసుకున్నారు.కొన్ని వారు కొందరు వారి పేరు మీద పట్టాలు మంజూరు చేసుకున్నారు. ఇప్పుడు ఇనామ్ భూములపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో వారిగుండల్లో రైల్లు పరుగెడ్తున్నాయి! తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తహసిల్దార్ కార్యాలయాలు తీసివేసి, మండల వ్యవస్థను ఏర్పాటు చేసింది. కారణాలతో అంటే, పట్వారిలతో రైతులకు ఎన్నో నష్టాలు జరుగుతున్నాయి. అని వారిని తొలగించింది. ప్రజలు ఎంతో సంతోషించారు. కానీ తిరిగి ఆ శాఖలో జరిగే రెవెన్యూ వ్యవస్థను గాలికి వదిలేసింది. దానితో భూముల రికార్డ్ నమోదు కాక, సంవత్సరం, సంవత్సరం జమాబంది జరగక, ఎవరు పట్టాదారో? ఎవరు కాస్తుదారో? ఎవరు కౌలు దారో? ఎవరు కబ్జాదారో? అర్థం కాకుండా పోయింది? రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయింది. ఏ ప్రభుత్వ మైన ఒక సమస్యను పరిష్కరించిన ప్పుడు మరో సమస్య ఉత్పన్నం కాకుడదు? అది నాటి ప్రభుత్వం చేసిన తప్పిదం.

సరైన వర్షాలు లేక, పంటలు పండక, నీటి వసతి లేక, వ్యవసాయం దండగ? అని మారు పనుల వైపు మొగ్గు చూపారు రైతులు.

ఇటుక బట్టీలు తయారు చేయడం. నగరంలో బిల్డింగ్ పనులకు వెళ్లడం వలన, ఊళ్లో ఉన్నవారు మిగతా వారి భూములను తమ పేర్ల మీద వ్రాయించుకోవడం జరిగింది.

కొందరు కబ్జాలు చేశారు. బ్యాంకు లోన్ల కోసం కొందరు ఒకే సర్వేనెంబర్ లో వున్న తమ పక్క ఉ న్న సర్వే నెంబర్ భూమిని వారు వ్రాయిం చుకోవ డంతో జరగవలసిన నష్టం ఎంతో జరిగిపోయింది.

మధ్యలో చెన్నారెడ్డి కాంగ్రెస్ తరపున గెలిచి ముఖ్యమంత్రి కావడంతో, జిల్లాల కలెక్టర్లంతా ముఖ్యమంత్రితో సహా సమావేశమై గాడి తప్పిన రెవెన్యూ వ్యవస్థ గురించి చెప్పారు. తక్షణమే రికార్డ్ మెయింటైన్ చేయకపోతే? ఎంతో ప్రమాదం? అని చెప్పగానే, ప్రభుత్వం స్పందించి వెంటనే మూడు గ్రామాలకు ఒక విఆర్ఓ ను నియమించింది. అది కూడా పదవ తరగతి పాస్ అయిన వారిని నియమించింది. వారికి జీత కింద ఒక్కొక్కరికి 1200 రూపాయలు వేతనంగా చెల్లించింది. అయినా అన్ని సమస్యలు తీరలేదు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మాభూమి అనే ఒక యాప్ను ఆన్లైన్లో ఉండేలా తయారు చేసి, ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో రికార్డ్ చేశారు. దానికి ఆధ

తెలంగాణ గుండె చప్పుడు వల్లంపట్ల నాగేశ్వర్ రావు

మహాకవి డా॥ కత్తి పద్మారావు
9849741695

వల్లంపట్ల నాగేశ్వర్ రావు బహుముఖ ప్రజ్ఞాశాలి. సామాజిక సాంస్కృతిక కళా రంగాలలో నిష్ణాతులు. 1955 అక్టోబర్ 20 తేదీన పరకాల తాలూకా వెల్లంపల్లి గ్రామంలో అనసూయమ్మ, బుచ్చయ్య దంపతులకు జన్మించారు. ఆయన చిన్నతనం నుంచే తల్లి ప్రేమలో ఏదిగారు. ఆయనది మాతృత్వానికి గుణం. ఆయన చిన్నతనంలో లచ్చమ్మ, నర్సమ్మ, రంగమ్మ, పాపమ్మ, వంటి చుట్టుప్రక్కల అమ్మల లాలి పాటల జోలాల్లో సంగీతాన్ని అందుకున్నాడు. ఆయన పల్లె తల్లి ఒడిలో ప్రకృతి బడిలో పెరిగిన మహాకవి. ఆయనది మానవాతా దృష్టి. ఆయన చిన్నతనం నుండి సమాజాన్ని, ప్రకృతిని, అక్షరాన్ని, కళని, చిత్రలేఖనాన్ని, గానాన్ని, మేళవించిన లోత్న సృష్టికర్త. ఆయనది నిశితమైన దృష్టి లోతైన పరిశీలకుడు.

విస్తృతమైన అధ్యయనం కలవాడు. పద్యం చదవడంలో ఆయకాయనే సాటి. పదో తరగతి చదువుతుండగానే ఆయన సెల్ఫ్ గవర్నమెంట్ డేలో తెలుగు పండితులుగా బాధ్యతలు తీసుకుని అద్భుతంగా పద్య భాగాలు బోధించిన మేటి ఉపాధ్యాయుడు. తండ్రికి అన్నయ్యకు కొలిమిలో గాలి తిత్తిలలో గాలి పట్టడం, గీర తిప్పటం, ఇత్తడి అల్యూమినియం రాగిలను కరగబెట్టి బిల్లలు పోయటం, రేకులు కడ్డీలుగా సాగకొట్టడం, తంగడి పట్టడం, మెరుగులు పెట్టడం, ముళ్ళకర్రకు అంచులు వేయడం వంటి ఎన్నో కంసాలి పనిలోని నైపుణ్యాలను ఆయన అభ్యసించాడు. ఆయన కవితా జీవితంలో కూడా ఒక గీతాన్ని అక్షరాల్లో కూర్చడమే కాక ఆభరణంలా చేయడం ఆయన గొప్పతనం. ఆయన జీవితమంతా చిన్నతనంలోనే కళాత్మకంగా రూపొందింది. ఆయన చిన్నతనంలో కొలిమిలో పొతం పెట్టిన బంగారం వంటివారు. ఆయన శరీరం ఛాయ కూడా బంగారపు వన్నెలో ఉంది. కళ్ళు సూర్యగోళాల్లా ఉన్నాయి, ఆయన పాలభాగం విశాలంగా ఉంది. ఆయన పనికి ప్రతిఫలమే కవిత్వం, ఆయన వింధ్య చతురుడు. మృదుభాషి, హాస్య చతురుడు, ఆయన ఎక్కడుంటే అక్కడ నవ్వుల పంట. పాకశాస్త్రంలో కూడా ప్రావీణ్యుడు, చాపల కూర వండితే స్త్రీ హస్తం. ఆయనది మాతృ హృదయం, ఆయన అన్నదమ్ముల వలెనే కాకుండా తల్లి ప్రేమ కురిపిస్తాడు. నాగేశ్వర్ రావు చిన్నప్పటి నుండే గొప్ప పెయింటర్, 1976-78 వరకు పరకాలలో గొప్ప కళాకారుడుగా వర్ధిల్లాడు. హేతువాద ఉద్యమంలో కూడా కొన్ని వందల బ్యానర్‌లు రాసాడు, కొన్ని వందల చిత్రాలు గీసాడు. ఆయన కళోద్యమకారుడు, ఆయన మొదటి నుండి గొప్ప ఆర్గనైజర్. 1979లో టి.టి.సి.పూర్తిచేసిన తర్వాత ఇక ఉపాధ్యాయ వృత్తిలో అత్యున్నత శిఖరాలకు చేరాడు.

వల్లంపట్ల నాగేశ్వర్ రావు సామాజిక విప్లవ మూర్తి. హేతువాద ఉద్యమ నిధి, ప్రజల దుఃఖం పట్ల యోజితుడయ్యే కరుణార్థుడు. ఆయనకు త్యాగం అంటే ఇష్టం.

సమగ్ర జీవుడు! అనే కవితలో
ఆశయం కోసం
అలుపెరుగక పోరాడేవాడు ఆదర్శనీయుడు
అమూల్యమైన జీవితాన్ని
దేశం కోసం ఫణంగా పెట్టడానికైనా
వెనుకాడని వాడు త్యాగధనుడు
తన సుఖమే సమస్తంగా
వర్తించే వాడు స్వార్థపరుడు
వ్యష్టే సమిష్టిగా
సమిష్టే వ్యష్టిగా
భావించి జీవించేవాడు
సమగ్ర మానవుడు
వాడే ధన్య జీవుడు 2001

ఈ కవితలో వ్యక్తిత్వం ఉన్న నాయకులంటే ఆయనకు ఇష్టమని చెప్పాడు. డా॥ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మాపూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు వంటి వారి ఆశయాల్లో నడిచేవాడు వల్లంపట్ల నాగేశ్వర్ రావు. ముఖ్యంగా ఆయన అంబేద్కర్‌లోని కుల నిర్మూలన భావం కలవాడు. ఆయన జీవితంలో కులం లేదు. ఆయనది కలం జీవితం. కళలనే కొలిమిలో కవితాభరణాలు సృష్టించాడు. ఆయన మా చెల్లెలు పద్మ గారిని కులాంతర వివాహం చేసుకున్నాడు. పద్మ గారు చాలా చైతన్యవంతమైన విద్యావతి. ఆవిడది గొప్ప వ్యక్తిత్వం, ఆత్మగౌరవ శిఖరం ఆమె, పద్మ కూడా స్ఫురద్రూపి. కళ్లు కాంతివంతమైనవి. మాటల్లో సత్యవాక్య పరిపాలన ధీశాలి. వారిద్దరి వివాహాన్ని 1982లో నేనే నిర్వహించాను. 40 యేళ్ల వివాహ జీవితంలో వారిరువురు ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. తమ కూతురు ఉజ్జ్వలను (నేనే పేరుపెట్టా) అత్యున్నత చదువరిగా తీర్చిదిద్దారు. ఆమె సంగీత ధ్వని, (మెలోడియస్ సింగర్) ఆమె పాడుతుంటే జలపాతం పొంగినట్లుగా ఉంటుంది. గ్రీష్మ ఋతువులో కూడా వసంత ఋతువును తేగల ఛాయని ఉజ్జ్వల. ఆమె మా మేనకోడలు, ఇక మా అల్లుడు స్పందన్‌ను నేను మానవతావాది అని పిలుస్తా. కరుణా హృదయుడు (సెన్సిటీవ్ పర్సన్) వల్లంపట్ల నాగేశ్వర్ రావు కళాబృందా లన్నింటికి మా చెల్లెలు పద్మ వంట చేసి పెట్టేది. వేదాంత, సుమ, మోహన్‌రావు, సమత, రమ సుధీర్, వీరి హేతువాద మిత్రులు. మా చెల్లెలు పద్మ మంచి టీచర్, ఉపాధ్యాయురాలుగా పేరెన్నికగన్నది. ఆమె ప్రధానోపాధ్యాయురాలుగా పదవీ విరమణ చేసింది. పద్మను మేము మా ఇంటి ఆడపడుచుగా భావిస్తాం. నేను అక్కడకు వచ్చినప్పుడల్లా చెల్లెలు పద్మ అతిథ్యాన్ని స్వీకరిస్తాను. ఆమెది అమృత హస్తం.

వల్లంపట్ల నాగేశ్వర్ రావు మంచి ఉపన్యాసకుడు, ఆయనొక కవి.

కవిత్వానికి అనే కవితలో
కవిత్వానికి ప్రాణముంది
పారే గుణముంది
కవితకు చలనముంది
కాలానుగుణ లక్షణముంది
కవిత్వానికి విచక్షణ వుంది
విలక్షణతతో వెలుగొందుతుంది
కవితకు మానవత్వముంది
మమత సమతల సమాహారమై భాసిస్తుంది
కవితకు విశ్వ జనీతవుంది
విశ్వమానవ కళ్యాణం కోసం ప్రజ్వలిస్తుంది
కదలి కదలించే కవితను అదుపు చేయకు
ఆత్మ సాక్షి కవిత చైతన్య ప్రదీప్తి కవిత
ఆంక్షలకు తలవంచనిదే అసలైన కవిత-2009

కవీ కవిత్వ లక్షణాలు చెప్తున్నాడు. కవిత్వం అనేది వ్యక్తి స్వార్థంలోంచి రాయకూడదు. కీర్తి కాంక్ష నుంచి కూడా రాయకూడదు. కవిత్వం అనేది ప్రాపంచిక దృక్పథం కలిగి ఉండాలి. కవిత్వానికి సామాజిక శ్రేయస్సు అవసరం. కవిత్వంలో దేశీయమైన సూక్తులు, నుడికారాలు అవసరం. తెలంగాణా ప్రజలు పాటల ప్రియులు. తెలంగాణలో ఉన్న అందరికీ ఏవో కొన్ని పాటలు వచ్చు. తెలంగాణ గడ్డలో ఎన్నో పోరాటాలు జరిగాయి. తెలంగాణ ప్రజలు శ్రమ జీవులు, తెలంగాణ చరిత్రలో బౌద్ధం విరాజిల్లింది. తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రేమ ఎక్కువ. తెలంగాణ ప్రజలు చెల్లిని, తల్లిని బాగా చూస్తారు. బావగారు ఇంటికి వస్తే పండగ చేస్తారు. తెలంగాణ ప్రజలు సామాజిక జీవులేకాక వినోదపు ప్రియులు కూడా. ఏదో ఒక పేరుతో పండుగలు చేసుకుంటూనే వుంటారు. విందు, చిందు వారికి ఇష్టం. తెలంగాణలో స్త్రీలకు డిటర్మినేషన్ ఎక్కువ.



తెలంగాణ భాషలో, యాసలో, నుడికారంలో వల్లంపట్ల తన కవిత్వాన్ని పలుకుతాడు. వల్లంపట్ల కళాజీవి, కమణీయమైన కంఠం ఆయనది. మృధువైనవాడు, ఆడవాళ్లంటే ప్రేమ, గౌరవం, మాటలు వెన్నెల కురిసినట్లు ఉంటాయి. పాటైనా, మాటైనా, కవిత్వమైనా సామాజిక స్పృహ నుండే వస్తాయి. వల్లంపట్ల నాగేశ్వర్ రావు సంఘజీవి, గుంపులేనిదే బ్రతకలేడు. తెలంగాణ ప్రజల్లో కూడా గుంపు జీవనం ఎక్కువ. వాళ్ళు ఒంటరిగా బ్రతకలేరు. పనిలో, వనిలో, గనిలో వాళ్ళు గుంపుగానే ఉంటారు. అమెరికాలో కూడా బతుకమ్మ పాటలు పాడుతారు. నేటివీటీని వదలరు. దేశీయత వారికి ప్రాణం. గటుక తిన్నా, కోడిని తిన్నా, పచ్చిపులుసు తాగినా, ఛాయ్ తాగినా ఒకటే తృప్తి, కళ్ళల్లో వెలుగు, మాటలో మంచితనం, అందుకే తెలంగాణ వాళ్ళు పోరాటధీరులయ్యారు. తిరుగుబాటు వారికి వెన్నతో పెట్టిన విద్య. నక్సలైట్ పోరాటాన్ని గానీ, తెలంగాణ పోరాటాన్నీ గానీ అలవోకగా నడిపారు. కులాధిపత్యం మీద కూడా గొప్ప తిరుగుబాటు చేసారు.

కులపోన్ని కాను నేను
కులపోన్ని కాను నేను కుళ్ళుబోతును కాను
వృత్తికారున్ని నేను లోకోపకారిని నేను
కమ్మరి వడ్రంగి కంచరి స్వర్ణకారి శిల్పి
విశ్వబ్రాహ్మణున్ని కాను విశ్వమానవున్ని నేను
నేత గీత చాకలి ధర్జీ కాపు రైతు కూలిని నేను
చాతుర్వర్ణ శూద్రుడ కాను శ్రమజీవన సూర్యుడ నేను
మాల మాదిగ దక్కలి చిందు అంటరానివాన్ని కాను
మూలవాసిని నేను అవనికే ప్రియ పుత్రుడ నేను
నాయీబ్రాహ్మనున్ని కాను నరుని కేశ శిల్పిని నేను
రెడ్డి వెలమ బ్రాహ్మణ వైశ్య అగ్రకుల అహంకారిని కాను
సాటి మనిషి క్షేమం కోరి చరితార్థిగా జీవిస్తాను

కులతత్వం వదిలేస్తాను మానవతను ప్రేమిస్తాను
సోదర భావంతో బతికి సమరసతను సాధిస్తాను
శ్రమజీవుల విభజించి ఊరేగిన మత ధర్మం
తెలిసింది స్వార్థ చింతన దోపిడి దారుల మర్మం
కుటిలమైన కుల ధర్మాన్ని కూల్చకుండా ఉండలేను
అత్మ గౌరవాన్ని దండి ఆయుధంగా సంధిస్తాను

వల్లంపట్ల నాగేశ్వర్‌రావు కవి సామాజిక విప్లవ కవి. కులతత్వానికి వ్యతిరేకి, వృత్తి కారులంతా సామాజిక జీవులే, కులం వారిపై రుద్దబడిందని తెలిపాడు. ఇది మహాత్మా ఫూలే, అంబేద్కర్ ఆలోచన విధానం. కవి కులం మీద తిరుగుబాటు చేస్తున్నాడు. కలం పునాదులను త్రవ్వుతున్నాడు. కుల విష వృక్షం మీద గొడ్డలి వేస్తున్నాడు. కుల బ్రాహ్మణ వాదాన్ని తన కవితాగ్నితో దహిస్తున్నాడు. కవి తిరుగుబాటుదారుడు, కవి మానవాతా వాది, కవి సాంస్కృతిక విప్లవయోధుడు, ఆధునిక మహాత్మా ఫూలేలా వృత్తికారులంతా సామాజిక జీవులే అని ప్రకటిస్తున్నాడు. వారి శిల్పాన్ని నుతిస్తున్నాడు. కంసాలి అంటే బంగారు ఆభరణాలు చేస్తాడు. కానీ ఆయన భార్యకి చిన్న బంగారం ఉండదు. ధనవంతులు ధరిస్తారు, విగ్రహాలు ధరిస్తాయి. అమ్మోరులకి, దేవోర్లకి బంగారం నగలు వేస్తారు, కంసాలి భార్య మాత్రం పసుపుతాడుతో ఉంటుంది. చేనేత కార్మికులు వస్త్ర ప్రపంచాన్ని సృష్టిస్తారు. కానీ చేనేతనేసే తల్లికి చిరిగిన వస్త్రాలే ఉంటాయి. ఈ దేశంలో ఆర్థిక దోపిడే కాదు సామాజిక దోపిడి జరుగుతుందని ఈ కవితలో

కవి ఆవేదన చెందుతున్నాడు. కవిలో వేదన ఉంది. తపన ఉంది. తపస్సు ఉంది. పరివేదన ఉంది, అభివ్యక్తి ఉన్నాయి. అందుకే వల్లంపట్ల నాగేశ్వర్ రావు గొప్ప కవి అయ్యాడు.

వల్లంపట్ల నాగేశ్వర్ రావు కత్తి కవుల సాంప్రదాయంలో మానవతా వాది. ఆయన మీద వేమన, కబీరు, సంత్ రవీదాస్, నాగేశ్వర్ రావు గారు మృదువైన మనిషి, మాటలు మెత్తని పూలలా ఉంటాయి, ఆ పూల నుండి కవితా సౌంగయ్యం వస్తుంది. అందుకనే ఆయన తెలంగాణ వైతాళికుడుగా ముందుకు వచ్చాడు.

అపురూప తేజావళి
బాణాసంచా పేలని భలే భలే దీపావళి
ఆరోగ్య దీపావళి ఆనంద రూపావళి
పరిసర కాలుష్యానికి నెలవు కాని దీపావళి
కళ్ళే దీపాలుగా ఆశయాలె కాంతులుగా
అవినిని వెలిగించే ఆత్మీయ దీపావళి కావాలి
కాలుష్యాన్ని రూపు మాపాలి స్వచ్ఛతను చంకనెత్తుకోవాలి
భూచక్రం బుస్సుమంటుంది
విష్ణు చక్రం తుస్సుమంటుంది
విషవాయువులు నషాలానికెక్కి మనుషులు పడే బాధలు
బడీల్‌మని పేలే బాంబులు టఫేలుమని కూలే కుక్కశేర్లు
బాణసంచా తయారీ కార్మాగారాల్లో
బాల్యం బలి కావాలా?
బాణసంచా దీపావళి హాలాహలి
అంతమవ్వాలి ఈ ఘోర కలి
వీధులు మిరిమిట్లు గొలిపే క్షణికానందం
మనుషుల కళ్ళుగప్పి ఖతం చేసే మాయా బజార్
సంస్కృతిలో అపశృతి కావాలి నివృత్తి
కాకూడదు జీవితం పండగ పేరుతో దండగ
బాణా సంచాకు తగలెట్టే డబ్బులతో
కొందాం రగ్గు కంబలి
చలితో వణికే దీనుల దేహాలపై
కప్పి చేద్దాం సందడి
పటాసులకు పెట్టి కాల్చే కాసులతో
కాద్దాం కమ్మటి సాంబారు అంబలి
పస్తులతో నక నకలాడే పేదల
కడుపులు నింపి చేద్దాం సంబరాల సింగిడి

కవి పర్యావరణ శాస్త్రవేత్త, జానపద గీతా సృష్టికర్త. విధవరాళ్ళ పునర్వివన కర్త. అక్షర విద్యకు పతాకెలెత్తిన ప్రజ్వలుడు, నీతి నిజాయితీకి పెట్టని కోట, ఆత్మీయతకు ఆకాశమంతా ఎత్తు, కులమత బేధాలులేని అందరివాడు, మరి ముఖ్యంగా మాకు బావగారు నా సహచరిణి స్వర్ణకుమారికి స్వయంగా తమ్ముడు.

మా కుటుంబ సభ్యుడు, మాలోని వాడు, మాతోని వాడు. ఎన్నో ఉద్యమాల్లో ఇద్దరం ఒకరై జ్వలించాము ప్రజ్వలించాము. ఇక ముందు కూడా నాతో ఆయన, ఆయనతో నేను. ○



ఎంత ఇరుకైన దారి ఇది

ఎంత ఇరుకైన దారి ఇది
అయితేనేం
ఎంత సుందర సుమధుర సుదీర్ఘ
రాగాలాపనా పయనం.
ఎన్ని వేదనాభరిత చిత్తడి నేలల వెనక
పరిమళిస్తున్న ఆనంద హేల.

గుప్పిళ్ళకొద్దీ విసిరే మాటల ముళ్ళు
పదునైన కత్తికొసలై
జీవితాన్ని గాయాల మూటగా మార్చినప్పుడు
సంపెంగ వీధుల స్వప్న సీమల్లో విహరిస్తూ
ఇరుకైన దారిన విశాల గగనాలను నాటుకుంటూ
నదీ ప్రవాహమై నడిచే ఉనికి.

పోరాటహంగులు లేకుండా గెలిచిన యుద్ధాలు
సమ్మోహితమవుతూ హత్తుకున్న శత్రువులు
అయోమయపు విభ్రమలో
చెలియలి కట్టదాటి ఉరకలు వేసే అలల గుసగుసలు
వెరసి మొత్తానికి వెలుగు కుందేళ్ళను
వెన్నెల గుప్పిట్లో అదిమిపెడుతూ
మక్కలకై చేతులు చాచే వెర్రి ఆశ.

పడి లేచిన కెరటమై ప్రతిసారీ
క్షణికమైన ఆవేశం కరిగి మరిగి ఆవిరై
అనంతానంత ఆత్మ సౌందర్యం అలదుకున్నప్పుడు
హద్దులు చెరిపేసుకుంటూ విస్తరించే అనుభూతి
దారి ఇరుకైనదే అయితేనేం
ఎంత సుమధుర గానం ఇది.

-స్వాతీ శ్రీపాద
8297248988

మనసు ఖాళీగాలేదు

ఉదయాస్తమయాలను స్వాగతించాలి
వచ్చి పోయే పక్షులను పలకరించాలి
వెలుగో వెచ్చదనమో ఆవరించుకుంటుంది
వెన్నెలో వర్షమో నిలువునా తడిపేస్తుంది
చుక్కల చమక్కులు అక్కున చేర్చుకుంటాయి
మెరుపు గర్జనలు గడగడలాడిస్తాయి
మబ్బులొచ్చి ముచ్చట్లాడుకుంటాయి
ఎంత శూన్యాసయినా నిండా పులకింతలే.
ఖాళీ అన్నపదానికి చోటస్సలు లేదు.
ఆకాశం విశాలం,ఉన్నతమంటూ బడాయి
ఎప్పుడో ఏడురంగుల విల్లు వంగుతుంది.
బాధలేవన్నా గూడు కట్టుకునేదిక్కడే
ఆనందాలు పరవళ్ళు తొక్కేదీ ఇక్కడే
ఆవేశమో,ఉద్వేగమో,ఆందోళనో,మరోటో
యదేచ్ఛగా తలుపు తడుతునే ఉంటాయి
ఒకోసారి మంటలూ చెలరేగుతుంటాయి
కడలిలా లోన బడబానలం మోస్తుంది
పైకి సాగరంలా
ప్రశాంతంగా కనిపించినా
నిరంతరం అలలు హోరెత్తుతుంటాయి
జ్ఞాపకాలు ఊగిసలాడుతుంటాయి
స్పందనల సవ్వడి
అహరహం వినిపిస్తుంది
సంకోచ వ్యాకోచాలు బాగా నేర్చినది
ఆకాశంలా నా మనసుకి ఖాళీ లేదు
మనసాకాశానికి
చెప్పలేనన్ని వ్యాపకాలు

-డాక్టర్ చక్రపాణి యిమ్మిడిశెట్టి,
9849331554

చిమ్నాలు

భానుని సెగలతో
వేడెక్కిన భూమి?
మేఘుని జల్లులతో
తడిసిన పుడమి !

కురిసెను విరిజల్లు?
తడిసి మురిసెను విరి
విరిసెను హరివిల్లు?
పురి విప్పెను మయూరి!

బాహ్య సౌందర్యము
చూసి మురిసిపోకుము
అంతః సౌందర్యము
ను అన్వేషించుము !

ఇల్లు దేవాలయము
భార్య ఇంటి వెలుగు
తల్లి-తండ్రి దైవము
పిల్లలు కంటి వెలుగు!

నాలుగు రాళ్ళను
పోగేసి ఉంచుకో...
నలుగురు మిత్రులను
సంపాదించుకో!

నీలో దీపము
వెలిగించాలి..
అజ్ఞాన తిమిరము
తొలగించాలి!

తీసిపోనిది కథ

'ఇక్కడా ఆడది ఆట బొమ్మేనా? అతగాడి చేతుల్లో ఒదిగిపోయి అబలగా ఆటలాడాల్సిందేనా!!' నాకు మటుకు చాల అనిశ్చితిగా ఉంది. సాటి ఆడదాని పట్ల సానుభూతి నిండిన ఆక్రోశమూ ఉంది నాలో.

ఇక్కడ ప్రదర్శిస్తూన్న వీధి నాటకంలో నాయికా నాయకులు పోటీ పడి నటించే అవకాశం ఉంది. కానీ పోటీ లేదు. ఆడపాత్ర ఒదిగిపోయి ఉంది. అంతా వాడిదే డామినేషన్. కనీసం డూయట్స్‌లో కూడా లేదు. పాట ప్లే అవుతోంది. హీరో హీరోయిన్స్ ప్రణయావేశాన్ని కనబరుస్తున్నారు. అందులోను అతగాడిదే పైచేయి అవుతోంది.

ప్రేక్షకులు మటుకు కళ్ళు అప్పగించి చూస్తున్నారు. చప్పట్లు కొడుతున్నారు. సందడి చేస్తూ ఉన్నారు. నేను మటుకు దానికి తద్ధిన్నం! ఇలాంటి వీధి నాటకాలంటే కొంత మక్కువ కావడంతో అవకాశం వచ్చినపుడు చూస్తూనే ఉన్నాను. ప్రతిచోటా ఆమెను రెండు చేతులతో ఎత్తుకొని గిరగిరా తిప్పడం ప్రేక్షకుల మనసుల్ని రగిలించి వెంపించడం. అంతా పురుషాధిక్య ప్రపంచం.. ఇక్కడా అంతేను. మచ్చుకైనా ఆడది ఆధిపత్యం ప్రదర్శింప జాలని సమాజం. అక్కడే నాకు మండు కొస్తుంది.

'ఏం తులసీ.. నాటకం గొప్పగుంది కదూ! ప్రక్కనే కూర్చున్న సువర్ణరాజు పలకరించాడు నన్ను. నేను మాటల్ని పొదగించడం ఇష్టంలేక మౌనం వహించాను. కారణం నేను స్త్రీల పక్షపాతిని. స్త్రీవాదినీను.

నాటకంలోని అమ్మాయి అలంకరించుకున్న అందాలతో మెరిసిపోతోంది. ఆమెను హత్తుకోవడాలు, చేతులలోకి తీసుకొని గిరగిరా త్రిప్పడాలు రోమాంటిక్ ట్రిక్స్ లేకపోతే వచ్చిన వారికి 'కిక్కు' ఉండదని నిర్వాహకుల ఉద్దేశ్యం. అందుకే అనేకసార్లు అతని చేతుల్లో ఒదిగిపోయిన నాటకాల్ని చాల చూశాను.

ఈ సన్నివేశాలు నాలోని ఫెమినిజానికి నప్పడం లేదు. 'ఆడది వాడి చేతుల్లో ఎప్పుడూ బుట్టబొమ్మగా ఉండాల్సిందేనా!' నాలోని భావన నన్ను నిలదీస్తూ ఉంది. అనేక యుగాలుగా నా ధోరణికి సమాధానం కానరావడం లేదు. తెలియని నీరసం నన్ను ఆవహించేస్తోంది ఇప్పుడు. ఆ డ్యూయెట్ సాంగ్‌ని చూడబుద్ధి కావడం లేదు. అందుకే నిరాశతో కళ్ళు మూసుకున్నాను.

'ఆడది వాడి చేతుల్లో ఎప్పుడూ బుట్టబొమ్మగా ఉండాల్సిందేనా!' నాలోని భావన నన్ను నిలదీస్తూ ఉంది.

ఆశ్చర్యంగా ఉంది. ప్రాంతమంతా చప్పట్లతో మారు మ్రోగిపోతోంది. ఆ కుర్ర హీరోయిన్ ఆ ముసలి హీరోని తన చేతులతో ఎత్తుకొని గిరగిరా త్రిప్పుతోంది. పాటకు తగ్గట్టు నర్తిస్తోంది. ఎందులోను తగ్గడం లేదు. రంగస్థలంలో ఇప్పుడు ఆయనగారిని డామినేట్ చేస్తూ ఉంది. తన అభినయంతో నాకు గొప్ప స్వాంతన చేకూరుస్తూ ఉంది ఆ అమ్మాయి.

ఆమె చేతుల్లోని వాడు చేతలుడికి విస్తుబోతున్నాడు. విషయం మింగుడుపడటం లేదు వాడికి. వాడికేగాదు ఎవరికీను. కానీ తన హీరోయిజాన్ని ఆమె ప్రదర్శిస్తూనే ఉంది అక్కడ.

అంతవరకూ అతనే అన్నీ అనుకున్నది అందరి ముందు 'కొత్త దృశ్యం' ఆవిష్కరింపబడుతోంది. 'ఆమె దృశ్యం' దేదీప్యమై ఆ లైట్ల వెలుతురులో దృశ్యమానమవుతోంది.

ఇంతవరకూ లేని ఉత్సాహం, ఇక్కడి అందరి లోను నిలుపుతూంటే తదేకమైన జనావళి చప్పట్లు ఆమెవైన పోకడల్ని స్వాగతిస్తు న్నాయి.

నిరంతరంగా చప్పట్లు లయాత్మకంగా విన్పిస్తూంటే నాలో ఒకానొక కొత్త పరిమళం వచ్చి చేరి నన్ను అనునయిస్తూనే ఉంది.

ఆ అమ్మాయి

-వడలి రాధాకృష్ణ,
సెల్: 9985336444

ప్రజా కవి కాళోజీ

కాళోజీ అంటే ఒక అక్షరం గళం
కాళోజీ ఒక అక్షర యుద్ధం
కాళోజీ నిరంతర ఉద్యమ జీవి
ప్రశ్నించే గొంతుక కాళోజీ!!!

వివక్షత ఎక్కడున్నా వ్యతిరేకించే కాళోజీ
మంచి ఎక్కడున్నా స్వాగతించే వ్యక్తి కాళోజీ
అన్యాయం అనిచివేతలపై
తిరగబడ్డ కాళోజీ
తెలంగాణ వైతాళికుడు కాళోజీ!!!

జీవభాష వైపే మొగ్గు చూపే కవి కాళోజీ
వీర తెలంగాణ నాది వేరు తెలంగాణ నాది
వీరై కూడా తెలంగాణ వీర తెలంగాణ ముమ్మాటికి
ఎలుగెత్తి చాటిన ప్రజా కవి కాళోజీ!!!

కాళోజి కవిత్వంలో కథల్లో స్వచ్ఛత కలిగిన కాళోజీ
అన్యాయాన్ని ఎదిరించినోడే
తనకు ఆరాధ్యుడని చెప్పిన కాళోజీ
స్వచ్ఛమైన మనసున్న ప్రజాకవి కాళోజీ
తెలంగాణ ఆధునిక సాహిత్య ముఖద్వారం కాళోజీ
కాళోజీ కవిత్వం భావితరాలకు ఆదర్శం!!!

-దేవులపల్లి రమేశ్,
9963701294

వంతెన

ఆ వంతెన నేనూ ఒకేసారి పుట్టాము
ఎన్ని బరువులను
ఎన్ని భాధ్యతలను మోసిందో
ఆ వంతెన!
కట్టలు తెగి బాహుదమ్మ నది మీద
పురుడు పోసుకొన్న ఆ వంతెన
ఎన్ని జీవితాల్ని ఆదుకొనిందో!
ఎన్ని బ్రతుకుల్ని ఒడ్డుకు చేర్చిందో?
ఒక్క సారి వరదలు పొంగిన ఆ నది
పల్లెల్ని ముంచినపుడు
ఆ వంతెన ఎన్నో జీవాల్ని
ప్రజల్ని కాపాడింది
వంతెన కాదది ..గోవర్ధన పర్వతం
రంగులు పులుముకొని
నిగనిగ లాడిన వంతెన
ఆరు దశాబ్దాల కాలాన్ని మింగింది
శిధిల మైన ఆ వంతెన బీటలు వారింది
ఆ వంతెన నడుము వంగిపోయి
కూలి పోయింది
ఆ ప్రక్కన్నే ఇంకొక క్రొత్త వంతెన
సమాంతరంగా .

-భానుమూర్తి
9888073105

రాక్షస క్రీడ

అన్నదాతవు నీవు
సదా సుఖీభవ...
వీర సైనికుడవు
చిరంజీవి భవ!

తల్లిది ఆప్యాయత
తండ్రిది బాధ్యత
గురువుది దక్షత
పిల్లలది యోగ్యత!

ఉమ్మడి కుటుంబాలు
నేడు కనుమరుగాయె
కన్న తల్లిదండ్రులు...
ఇపుడు కడు బరువాయె!

నింగిన రవి లేనిది
జగతికి వెలుగేది
గృహమున సతి లేనిది
ఇంటికి కళ ఏది!

-బెన్నూరి వనజాక్షి
9849416330

ప్రేమ పేరుతో ఈ మగ రాక్షస జాతి
అమ్మాయిల జీవితాలను బలి చేస్తారా?
ప్రేమిస్తే గుండె నిబ్బరం కావాలి
త్యాగాల గూడ్లు అల్లాలి
ఎదురొచ్చే కష్టాల అలల నుండి బయట పడాలి
నువ్వు ప్రేమిస్తే సరి పోదు
నీకా అర్హత వుందా?
నీ హృదయాన్ని ఆమెకు సమర్పించావా?
నీ ప్రేమను ఒక గులాబీ పూవుతో సరి పోదు
ప్రేమించడానికి అర్హత కావాలి
ఆమె మనసులో నువ్వు కదలాలి
ఆమె కళ్ళల్లో నీ ప్రతిరూపం కదలాడాలి
ఒన్ వే ట్రాఫిక్ లా ఆ అమ్మాయిని వేధించకు
అమ్మాయి బ్రతుకు లో నిప్పులు చల్లకు
కోన్ కిస్కా నువ్వెడవోయ్?
ఎక్కడో ఫేస్ బుక్ లో ౨
ండు ప్రేమ గీతాలు వ్రాస్తే
నిన్ను ప్రేమించాలా?
నీతో సరదాగా
సోషియల్ మీడియా లో మాట్లాడితే
ఆ అమ్మాయి నిన్ను ప్రేమించిందినా?
ఆడది అంటే అంగట్లో అమ్మే కమాడిటీ కాదు
నీ ప్రేమ బూటకం అని తెలిసీ
నువ్వు ఆడే నాటకంలో ఓడి పోతున్న
అమ్మాయిల బ్రతుకులు
అర్థాంతరంగా ముగుస్తున్నాయి
కాదేదీ నీ స్వంతం,
అనుకోకు ఆమె పుట్టింది నీ కోసమని...
నీకు జన్మ నిచ్చిన తల్లి లాగా
ప్రతి స్త్రీ మూర్తిని గౌరవించు
పెట్రోలు పోసి , ఆసిడ్ చల్లి, కత్తితో పొడిచి ,
విషం తాగించి , మోసం చేసి , సహ జీవనం చేసి
మాయ మాటలు చెప్పి , లేచి పోయి , పారి పోయి
అమ్మాయిల జీవితాల్ని నడిరోడ్డున సిలువ వేస్తున్నారు
ఏ దేశ మేగినా ఏమున్నది గర్వ కారణం?
అనాదిగా స్త్రీ మూర్తి పురుష జాతి దౌర్జన్యాలకి
బలి అవుతోంది
బస్సుల్లో , రైళ్ళల్లో , మార్కెట్లో, ఎక్కడ బడితే అక్కడ
గాంగ్ రేపులు చేస్తూ స్త్రీ మూర్తిని హింసిస్తున్నా
కళ్ళు మూసుకొని పేజీలు తిరగేస్తున్నాము
ఒక నిర్భయ , ఒక అభయ, ఒక దిశ
మాతృ స్థానాన్ని అంగాంగాల్ని
వికృతంగా హింసించి
వారి జీవితాలు గాల్లో కలిసి పోయినా
నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాము
గొలుసులతో కట్టి
పైశాచిక ఆనందం అనుభవించే
రాక్షస జాతి పురుషులు కొందరు
వావి వరసలు లేకుండా తల్లి ,
చెల్లి, కూతుళ్ళతో
లైంగిక హింసలు చేసి
ఆనందించే దుర్మార్గులు కొందరు
గృహ హింస చేస్తూ పైకి సన్మ

కవిసంధ్య

కవిసంధ్య
సాహితీ సాంస్కృతిక సంస్థ, యానాం
నిర్వహణలో

శిఖామణి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం-2023

కవి సంధ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం

శిఖామణి సమగ్ర సాహిత్యం – పరిశోధన
సంపుటం – 7 ఆవిష్కరణ
కవిసంధ్య–44 గద్దర్ స్మారక సంచిక ఆవిష్కరణ

29,అక్టోబర్ 2023,
ఆదివారం, సా.5.30 గంటలకు,
ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రాంగణం
పౌర గ్రంథాలయం, ద్వారకా నగర్, విశాఖపట్నం.

దాట్ల దేవదానం రాజు
అధ్యక్షులు, పురస్కార కమిటీ
9440105987

డా. శిఖామణి
అధ్యక్షులు, కవి సంధ్య
9848202526

ప్రస్తావన:
కళై మామణి
దాట్ల దేవదానం రాజు
ప్రముఖ కవి, రచయిత, అవార్డు కమిటీ అధ్యక్షులు

డా. విజయ్ భాస్కర్ సాహిత్యపరిచయం:
శ్రీ అట్టాడ అప్పలనాయుడు
ప్రముఖ రచయిత, విమర్శకులు

డా. సుంకర గోపాల్ కవిత్వ పరిచయం:
శ్రీ పాయల మురళీ కృష్ణ, ప్రముఖ కవి, విమర్శ కులు

ఆత్మీయఅతిథులు
శ్రీ మధునా పంతుల సత్యనారాయణ మూర్తి
ఆంధ్రీ కుటీరం, పల్లిపాలెం

డా వరుగు భాస్కర్ రెడ్డి ప్రిన్సిపాల్,
డా. ఎస్. ఆర్. కె. ప్రభుత్వడిగ్రీ కళాశాల, యానాం
డా. గూటం స్వామి, ప్రముఖ కవి, రచయిత వ్యాఖ్యాత
శ్రీ ముమ్మిడి చిన్నారి ప్రముఖ చిత్రకారుడు, కవి
అవార్డు గ్రహీతల స్పందన
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
డా. సుంకర గోపాల్

సభా కార్యక్రమం: సా. 5.30 ని. లకు
సభాధ్యక్షులు
ఆచార్య బేతవోలు రామబ్రహ్మం
ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత
భాషా సమ్మాన్ పురస్కార గ్రహీత

ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త
శ్రీ మల్లాడి కృష్ణా రావు
పూర్వ మంత్రి,
ఢిల్లీ లో పుదు చ్చేరి ప్రభుత్వ ప్రతినిధి

సభా ప్రారంభకులు
శ్రీ మండలి బుద్ధ ప్రసాద్
పూర్వ ఉప శాసన సభా పతి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

గౌరవ అతిథులు
ఆచార్య చందు సుబ్బారావు
ప్రముఖ రచయిత, విమర్శకులు
శ్రీ గంటేడ గౌరు నాయుడు,
ప్రముఖ కవి, రచయిత
శ్రీ చింతకింది శ్రీ నివాసరావు
ప్రముఖ రచయిత

అవార్డు ప్రదానం
కళారత్న డా. శిఖామణి
అధ్యక్షులు, కవి సంధ్య

నాంది :
ఆచార్య ప్రయాగ సుబ్రహ్మణ్యం
గీతం విశ్వవిద్యా లయం

సాహిత్యం లో జీవన సాఫల్య కృషికి ఇచ్చే
శిఖామణి సాహితీ పురస్కారం –2023
పురస్కార గ్రహీత
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
ప్రముఖ నాటక రచయిత, కేంద్రసంగీత నాటక అకాడెమి అవార్డు గ్రహీత
భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

కవిత్వం లో యువ కవులకు ఇచ్చే
శిఖామణి యువ పురస్కారం –2023
పురస్కార గ్రహీత
డా. సుంకర గోపాల్
ప్రముఖ యువకవి, అధ్యక్షులు,తెలుగు శాఖ,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం

గ్రంథావిష్కరణ
శిఖామణి సాహిత్య సర్వస్వం, సంపుటం –7
పరిశోధన –ప్రయోగవాది పతాకి

కవి సంధ్య 44, గద్దర్,
సంచిక ఆవిష్కరణ

కవి సంధ్య ప్రతిభా పురస్కారాలు
సాహిత్య కళా రంగాలలో
సుప్రసిద్ధులైన పదిహేనుమందికి

సాహిత్యం లో జీవన సాఫల్య కృషికి ఇచ్చే
శిఖామణి సాహితీ పురస్కారం –2023
పురస్కార గ్రహీత
డా. దీర్ఘాశి విజయ్ భాస్కర్
ఖ నాటక రచయిత, కేంద్రసంగీత నాటక అకాడెమి అవార్డు గ్రహీత
షా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
కవిత్వం లో యువ కవులకు ఇచ్చే
శిఖామణి యువ పురస్కారం –2023
పురస్కార గ్రహీత
డా. సుంకర గోపాల్
ప్రముఖ యువకవి, అధ్యక్షులు,తెలుగు శాఖ,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తాడేపల్లి గూడెం
గ్రంథావిష్కరణ
శిఖామణి సాహిత్య సర్వస్వం, సంపుటం –7
పరిశోధన –ప్రయోగవాది పతాకి
కవి సంధ్య 44, గద్దర్,
సంచిక ఆవిష్కరణ
కవి సంధ్య ప్రతిభా పురస్కారాలు
సాహిత్య కళా రంగాలలో
సుప్రసిద్ధులైన పదిహేనుమందికి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 979వ రోజు 'అమ్మ అల్లం- ఆలి బెల్లం' అనే అంశంపై పలువురుకవులు తమ కవితలను పంచుకున్నారు. 'అమ్మ అల్లం- ఆలి బెల్లం' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

హృదయ చెమ్మ

సిన్నప్పుడు
అమ్మ ఓ క్షణమైనా దూరమైతే
ఒకటే ఏడ్పుడు
ఎక్కెక్కిపడే కంఠశోషలో
అమ్మే కళ్ళల్లో కనబడేది
అమ్మను చూశాక
ఎన్ని నవ్వుల పువ్వులో
బుగ్గల్లో పూసేవి.
కాలం పాదుకలను దర్శించుకొని
కట్టెపలకపై అక్షరాలు దిద్దే యాల
బడి యాత్రంతా అక్షర జ్ఞానమే
ఒక్కో గురువు బతుకుతెరువు దీపమే.
వయసు జోష్ లో
పెళ్ళి పుస్తకం
కోరికల నెమలీకల పుటల సంకలనం.
సంస్కారంలో గతితప్పిందో
సంసార సాగరంలో మునిగిందో
ఒడ్డుకు చేరని కాంతా చింతనలో
తల్లి దయ్యమై గోచరిస్తే
తండ్రి నీడే భరించలేని జుగుప్స.
ఉమ్మడి కుటుంబాలు
హృదయ చెమ్మ లేని దీపాలైనాక
పుల్లలు లేని గొడుగులా
ఏకశిలై పరిమళాలు లేని పూల కొమ్మ
ఒంటరైన ఎడారి ఒంటె జీవనం.
స్వార్థం గూట్లో
చెప్పుడు మాటలు
చెవిలో పడ్డాకా
పుల్లల్లేని పక్షి గూడు జీవితం
ముసలి అవ్వయ్యలు దారం తెగిన
పతంగులు.
వయసు పాల పొంగు
అతిగా మంటపై పొంగినా నిప్పులపాలే
చివరాఖరికి ఆదుకునేది
రక్తసంబంధమే.
గతి తప్పిన మనసులకు
కాలజ్ఞానం ఎన్నడో??!
బతుకంటే మమతానుబంధాలనే
అసలు విలువలు తెలుసుకునేదెప్పుడో.

-ఏడెల్లి రాములు

ఇద్దరూ ఇద్దరే

ఆ.వె : భాష కంద లేని భావ మేరా అమ్మ!
కవిత వ్రాయ లేని కావ్యమమ్మ!
ఊహకంద లేని ఉత్ప్రేరకంబమ్మ!
బ్రతుకు దారి చూపు బాట అమ్మ!!.
ఆ.వె : తల్లియెపుడుజూడు తనయుని
కడుపును!
భార్యయెపుడు జూడు బాధ్యతలను!
తనయులెపుడు జూడు తల్లి తండ్రులాస్తి!
తెలుసుకొని నడుచుకొ తెలివి గాను!!.
ఆ.వె:అమ్మ తీరు గాను ఆదరించుమెపుడు!
బ్రతుకు బాట నడుపు బాధ్యతగను!
కష్ట సుఖములందు కలిసి మెలిసియుండు!
అమ్మ లేని లోటు ఆలి తీర్చు!!.
ఆ.వె: ఆకలేసినపుడు అమ్మ గుర్తుకువచ్చు!
నడక మారినపుడు నాన్న గుర్తు!
బాధ వేసి నపుడు భార్యయే దిక్కగు!
నమ్మినడుచుకొనుట న్యాయమేర!!.

- కనకయ్య మల్లముల

మారిన కొడుకు

ఆ.వె
పెళ్ళికాక ముందు నల్లిలా మెదిలెను
పెళ్ళియవగ తల్లి అల్ల మాయె
తల్లి మాట వినక పెళ్ళాము బెల్లమై
కసరుకొనెను కొడుకు కరువు గాను!.
ఆ.వె
ఆలిమాట వినుచు నానందముగాను
తల్లిమీద ప్రేమ తక్కువాయె
చిన్న విషయమైన చీటికిమాటికీ
తిట్టుచుండె కొడుకు చిత్రముగను!.

- జక్కని గంగాధర్

తల్లివేరు

అనుభవాల తోటలో
నోటిమాటలో
ఎదుటివారి సూటిపోటి మాటలో
కానీ మానసిక పరిపక్వతల లేమిలో
తొందరపడి నోరు జారిన పలుకులే.
అతి సర్వత్ర వర్జయేత్
బాధ్యతల చట్రంలో బంతాటలా
పరిమితిలో పలుకులు చేతలుంటే
పదాలవసరంలేని పనులే
బుద్ధినేర్వని రోజులలోనే
బువ్వకు జీవగడియారమై
బొజ్జ నింపిన భూరి మనస్సు
బుద్ధి ఎట్ల పుడుతుంది
పుసుక్కున సూటి పోటి మాటకు.
యవ్వనపు సుఖాల మీద
యావలున్నంతమాత్రాన
పెంచి పెద్దజేసిన తల్లివేరుకు
చీడపురుగైతే
మనుగడే ప్రశ్నార్థకం.
ఆలి సైతం మన పిల్లలకు తల్లేనన్న
మూలసూత్రం మరిచామో
మార్గదర్శకమే మన నడవడికై
సిగ్గుపడే రోజొకటొస్తుందని గుర్తించాలి

-నగునూరి రాజన్న

కారం-తీపి

అమ్మ అనే పదం రెండక్షరాలే
అ బిఅందేది, అన్నీ సమకూర్చేదీ
అబిఅవును, మబిమమతల నెలవు.
ఆబిఆమడదూరంనుంచీ ఆదరణకై,
లిబిలిప్తలో వచ్చి
అంతా తానై విజృంబించేదీ !!!.
కాని కారం
తీపి లేని జీవనం
చేదు, పులుపు వగరు లతో
నిండి రుచి లేని జీవనం
ఆశించ వద్దు.
చేతనైన జీవితం
చెంతనుంది
మార్చుకొని దిద్దుకుంటే స్వర్గం
మనలో లేని శక్తి ఏదీ !!
తర్కించి, తరించడమే!!.
అల్లమైనా బెల్లమైనా
అవసరానికి వాడేదే
సరిగ్గా వాడితే రుచి
అద్భుతం, అమోఘం!!.
జీవితాన కూడా
ఇదే మంత్రం
సర్వ సౌభాగ్యాలకు నెలవు
సంతోషాల తటాకం
గుర్తుంచు కోండి ఈ మంత్రం !!!!

- కె.కె.తాయారు

లోకోక్తి

ఆకలి రుచి ఎరుగదు
నిద్ర సుఖం ఎరుగదు
వ్యామోహం బంధం ఎరుగదు
కంటికి రెప్పలా కాపాడిన అమ్మ
ఆలి వ్యామోహంలో కనుమరుగు
వ్యామోహం ఎండమావి
ఊహాలోకంలోనే దర్శనం
వాస్తవంలో చూడబోతే కానరాదు.
జీవితాన్ని ఇచ్చింది అమ్మ
జీవితానికి తోడునిచ్చేది ఆలి
ఇద్దరూ శరీరానికి రెండు కళ్ళు
ఇద్దరూ జీవితానికి అండదండలే
ఆదరాభిమానాలకు కారకులే
అనువుగాని మాటలు
పెడచెవిన పెట్టాలి.
వినీ వినన్నట్లే గుంభనంగా ఉండాలి
ఐక్యతకు భంగం వాటిల్లకుండా
అనునయంగా మెలగాలి
నేటి తల్లి నిన్నటి కోడలే కదా
నేటి కోడలు రేపటి తల్లే కదా
ఇద్దరినీ మెప్పించే ప్రయత్నం
నిరంతరం చేస్తూనే ఉండాలి
తల్లీ కూతుర్లలా అనునయంగా
నిత్యం వారుండేట్లు చూడాలి
ఇద్దరినీ సమభావంతో చూస్తూ
సంతోషంగా బతకాలి
మానవ జన్మకు సార్థకత తేవాలి.

-గుండం మోహన్ రెడ్డి

తక్కెడ

ఘాటు ఘాటు అల్లం
ఒంటికి ఆరోగ్యం
తీపి తీపి బెల్లం
చేయవచ్చు దగా!
సంతానం చెడు ఐనా
చెడ్డ తల్లి లేదుగా!.
ఘాటుగా అన్పించు
అమ్మ మాట చేతలు!?
బాల్యం నుంచి
వినీ వినీ బోర్ బోర్
కమ్మకమ్మగా బల్ పసంద్ గా
మాటలు మిఠాయీ బుట్టలో పెట్టే.
అమ్మ పొట్ట చూసి
బిడ్డ కడుపు నింపు
భర్త జేబు చూసి
పడతి విసురు వల.
అమ్మ-ఆలి
తాసు పళ్ళాలు
ఎక్కువ తక్కువ
పైకి కిందికి ఊగుతుంటే
పాపం
ఇద్దరు మగువల మధ్యలో
శాండ్ విచ్
అందుకే ఉండాలి తటస్థంగా
ఆ..ఊ..అంటూ
చిక్కిరా మిడుతంభొట్టులా మారకు.
అమ్మ లేనిదే తన ఉనికేది
ఆమెకు పతి ఏడీ?
స్వతహాగా దొరికే అల్లం
చెరుకు రసంతో బెల్లం
గరం గరం చాయ్‌తో
ఆరోగ్యం ఆనందం.
నేటి బెల్లం కాబోయే అల్లం
నేటి అల్లం ఆనాటి బెల్లం
అత్తకి విలువిస్తే మర్యాద
కాటికి కాళ్ళు చాచుకున్న
నాకెందుకు యావ అని
అమ్మ ఊరుకుంటే ఉత్తమం.
ఇద్దరి మధ్యా తలదూరిస్తే
అడకత్తెరలో పోకచెక్క ఓమానవుడా!
అందుకే ఇద్దరూ కావాలి నీకు
పొరపాటున గొడవలో
తలదూర్చమాకు.

-ఎ.రాజ్యశ్రీ

ఇంటింటి రుచి

అందరికీ తెలిసిందైనా
అక్షరీకరించడం
అంత సులువేంకాదు.
ఎప్పుడు రుచి మారుతుందో
ఎలా మార్పు మొదలవుతుందో
అర్థం చేసుకోవడంలోనా
అపార్థం చెందడంలోనా.
చేజారిపోతారని భయమా
చేజిక్కించుకోవాలని ఆరాటమా
రెండుచేతులూ
ఇరుపక్కలా లాగుతుంటే
చప్పట్లు కొట్టలేని అశక్తతా
చేతుల్ని కలుపలేక పడే ఆవేశమా.
తాను ఒకప్పుడు బెల్లమే అయినా
కోడలొచ్చాక అల్లమనుకుంటూ
తన కూతురు కలకాలం
బెల్లంగా మిగలాలని.
కలిసిఉండేవాళ్ళే
మనసులు కలుపక
ఎవరికివారే
రుచులను కొనితెచ్చుకొని
డోలు వాయిస్తుంటే

చూసుకోరాదే

పుట్నకాడ్నించి
సోరోనిదాకా!
తినబెట్టి!
కడ్గబెట్టి!
అమ్మ జేసిన
చాకిరంతా
మర్చిపోయి!
బిడ్డ తిట్టిన!
చీత్కారం చేసిన!
అమ్మకు పొత్తిల్ల కాడోడే!!
అమ్మ ఏడీకి పోలేదు!
ప్రేమ ఇడ్సలేదు!
అమ్మ అల్లమె ఆయె!
చేసుకున్నామే
కవ్వించి!
మురిపించి!
కట్నమిచ్చి!
బంగ్లాలిచ్చి!
కొత్త సుట్టరికం నేర్పించి!
కొనుక్కున్న సుక్క!
అమ్ముడుపోయిన బిడ్డ!
మరే..ఆలి బెల్లమే!
అల్లం!బెల్లం!
రెండూ పంటికి! ఒంటికి!మందే!!
అమ్మను మర్సొద్దు!
ఆలిని ఇడువొద్దు!
తెలుసుకుంటె మంచి!
పాడుచేసుకుంటె
బతుకు మురికి సంచి!!

-జె.నరసింహారావు

ఎవరి స్థానం వారిది

రెక్కలు రాని గువ్వ పిల్ల
తల్లి స్పర్శకై
తన ప్రేమకై
ఎదురుచూస్తున్నట్లు
అమ్మ నిమిషం కనుమరుగైనా
కన్నీరే నీ బాల్యంలో
బాల్యంలో బెల్లమై
తీపి మాటలు చెప్పిన అమ్మ
తప్పొప్పులను నేర్పిన అమ్మ
నీ కష్టాలకు కన్నీరు కార్చిన అమ్మ
యుక్తవయస్సు నీకొచ్చాక
ముసలి వయసు తనని చేరాక
అల్లమైపోయిందా
తన మాట
కటువుగా అనిపించిందా?.
తప్పొప్పులు చెబుతుంట
చాదస్తమైందా?
తన కష్టానికి
ఈనాడు నువ్వు కారణమైనా
తల్లి ఎప్పుడూ
నీ బాగోగులు
మరచి ప్రవర్తిస్తుందా?
బెల్లమని తలచిన ఆలి
తల్లికి సాటి అవుతుందా?!
ఎవరి స్థానం వారిదే
గుర్తించి విలువిస్తే
నీ జీవితంలో వెన్నెలలే!.

- పగడాల రెడ్డెమ్మ

ఈ బెల్లం అల్లంగా మారేవరకు
నాలుకకు రుచి మరిపించాలి
అందుకై
తండ్రి అనుభవాలు అడగాలి.

-గుర్రాల వేంకటేశ్వర్లు

సిరి ధాన్యాలతో ఆరోగ్య సిరులు పండేనా?!

ఐక్యరాజ్యసమితితో పాటు "ఆహార మరియు వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఎఫ్ ఏఓ)" 2023ను "అంతర్జాతీయ మిలెట్స్ సంవత్సరం(ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిలెట్స్)-2023"గా ప్రకటించడంలో భారత్ ప్రభుత్వం తీసుకున్న చొరవ ప్రశంసనీయం. మిలెట్స్ లేదా చిరుధాన్యాలు/సిరి ధాన్యాలు/తృణధాన్యాల వినియోగంతో ఆరోగ్య పరిరక్షణతో పాటు అధిక పోషకాలు సమపాళ్లలో శరీరానికి అందించబడతాయని ప్రజలకు అవగాహన పరచడానికి 2023 ఏడాదిని ప్రపంచ దేశాలు, ముఖ్యంగా భారతం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. భారత ప్రభుత్వం 2018 ఏడాదిని "నేషనల్ ఇయర్ ఆఫ్ మిలెట్స్ (జాతీయ మిలెట్స్ సంవత్సరం)"గా పాటించి పలు అవగాహన కార్యక్రమాలతో పాటు వాటి ఉత్పత్తి/వినియోగం/పంపిణీ అంశాల్లో అవగాహన కలిపించిన విషయం మనకు తెలుసు. మిలెట్స్ పండించడానికి అతి తక్కువ సాగు నీరు అవసరం అవడమే కాకుండా తక్కువ కాలంలో పంట రైతు చేతుల్లోకి వస్తుంది.

భారత్ – గ్లోబల్ హబ్ ఆఫ్ మిలెట్స్:

మిలెట్స్‌ను ఆహారంగా వాడకానికి ప్రజా ఉద్యమం (పీపుల్స్ మూవ్‌మెంట్) రావాలని, భారత దేశం "గ్లోబల్ హబ్ ఆఫ్ మిలెట్స్"గా సుస్థిర స్థానం పొందిందని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను మనం ఇంకా మరిచి పోలేదు. ఆసియా దేశాల అవసరాలకు 80 శాతం, ప్రపంచ దేశాల జనాభా అవసరాలకు 20 శాతం మిలెట్స్‌ను భారత్ అందిస్తున్నది. 2023-24 ఏడాదిలో మిలెట్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు భారత ప్రభుత్వం భారీ నిధులను కూడా కేటాయించింది. భారత దేశంలో ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థల ద్వారా మిలెట్స్‌ను పేదలకు తక్కువ ధరకు/ఉచితంగా అందజేస్తున్నది. సుస్థిరాభివృద్ధి, రైతుల సాధికారత, ఆకలిని తరమడం, ప్రతికూల వాతావరణ మార్పుల కట్టడి, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యవసాయ ఆహార వ్యవస్థలను బలోపేతం చేయడంలో మిలెట్స్ ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి.

చిరుధాన్యాలతో ప్రజారోగ్య పరిరక్షణ:

ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిలెట్స్-2023 నినాదంగా "ఆరోగ్య చిరుధాన్యాలు, ఆరోగ్య ప్రజలు (హెల్దీ మిలెట్స్, హెల్దీ పీపుల్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆరోగ్య పరిరక్షణకు మిలెట్స్ ఉపయోగపడడంతో వాటి ఉత్పత్తి, వినియోగం, వాటి విలువను పెంచడం కోసం పలు చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. అధిక పోషక విలువలు కలిగిన తృణ ధాన్యాలను అనారోగ్య సమస్యలు ఉన్న వారు మాత్రమే అధికంగా వినియోగిస్తున్నారు. ఆరోగ్యవంతులు సిరి ధాన్యాలను వాడిన వారు అనారోగ్యాలకు దూరంగా ఉంటారని గమనించాలి. ప్రతి రోజు మన ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా జాగ్రత్త పడాలి.

ముఖ్యమైన మిలెట్స్‌లో రాగులు, కొర్రలు, ఎండు కొర్రలు, అరికెలు, సామలు, ఉధలు వంటివి సిరి ధాన్యాల వర్గంలోకి వస్తాయని మనకు తెలుసు. సన్నని గడ్డి లాంటి మొక్కల ద్వారా లభించే చిరుధాన్యాల్లో తక్కువ కెలరీలు, అధిక మాంసకృత్తులు/పీచు పదార్థాలు ఉంటాయి. మిలెట్స్ ఆహారంతో జీర్ణశక్తి మెరుగుపడడం, కండరాల పని తీరు పెరగడం, గాయాలు తొందరగా మానడం, మలబద్ధక సమస్య దూరం కావడం, బరువు తగ్గడం, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపించడం జరుగుతుంది. ఈ ప్రయోజనాలతో పాటు నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, మూర్ఛ రోగం, మధుమేహం, బిపీ, రక్తహీనత, మలబద్ధకం, కామెర్లు, వీర్యకణాలా సమస్యలు, కంటి సమస్యలు లాంటి అనారోగ్యాలకు ఔషధాలుగా తృణ ధాన్యాలు దోహదపడతాయి. గ్లూటిన్ రహిత శాకాహార మిలెట్స్‌లో ఫాస్ఫరస్‌తో పాటు కాల్షియం, ఐరన్, ఖనిజ లవణాలు లాంటి పోషకాలనేకం అధిక పరిమాణంలో ఉంటాయి.

సిరి ధాన్యాలు పోషకశక్తి కేంద్రాలు:

చిరు ధాన్యాలు ఆరోగ్య హేతువులని అధిక పరిమాణంలో తినరాదు. సేంద్రియ పద్ధతిలో పండించని, పాలిష్ చేయని మిలెట్స్‌ను నానబెట్టిన తర్వాత పరిమిత పరిమాణంలో తీసుకోవడం ఉత్తమం. హైపోథైరాయిడిజంతో బాధ పడే వారు, నున్నిత జీర్ణక్రియ ఉన్న బలహీనులు చిరు ధాన్యాలను ఎక్కువగా తీసుకోవద్దు. భారత ప్రభుత్వం మిలెట్స్ అమ్మకాలకు జిఎస్‌టీ పన్నులను రద్దు చేయడంతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. "పోషకశక్తి కేంద్రం"గా పని చేస్తున్న తృణ ధాన్యాలను మన ఆహారంలో భాగం చేసుకుంటూ ఆరోగ్య భారత నిర్మాణంలో మన కర్తవ్యాలను నిర్వహిద్దాం.

- డా॥ బుర్ర
మధుసూదన్ రెడ్డి,
99497 00037

సునందామృతం

గగన కుసుమ న్యాయము

గగనం అంటే ఆకాశం,నింగి, అంబరం, అంతరిక్షం అనంతం, మిన్ను,దివి అనే అర్థాలు ఉన్నాయి.కుసుమం అంటే పువ్వు/ పుష్పము,విరి లాంటి అర్థాలు ఉన్నాయి.

ఆకాశములో పూలు పూయడం అసంభవం, అసాధ్యం కూడా. మనకు సాధ్యం కాని,పొందలేని వాటి గురించి ఈ న్యాయమును ఉదాహరణగా చెబుతుంటారు.

మొక్కలకు చెట్లకు, తీగలకు పూలు పూస్తాయి కానీ శూన్యంగా ఉన్న ఆకాశానికి పూలు పూయవు కదా!

భారత,రామాయణ ఇతిహాసాలు , పురాణాల్లో స్వర్గలోకం,నరక లోకం ఇంద్రలోకాలు మొదలైనవి ఉంటాయని చదువుకున్నాం.

నరక లోకం పాతాళంలోనూ,ఇంద్ర లోకం ఆకాశంలోనూ ఉంటాయని అంటుంటారు. ఇంద్ర, స్వర్గ లోకాల్లో దేవతలు నివసిస్తారనీ,ఆ లోకంలో కామ ధేనువు, ఐరావతం లాంటి వాటితో పాటు కల్పవృక్షం, పారిజాతం లాంటి వృక్షాలు ఉంటాయని చదువుకున్నాం.

అవి చదవడం ,వినడమే తప్ప చూసిన వారూ, కోసిన వారూ ఎవరూ లేరు. మానవుడికి వాటిని పొందడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. కాబట్టి దీనిని గగన కుసుమ న్యాయంగా చెప్పుకోవచ్చు. "ఆకాశానికి నిచ్చెన వేయడం"అనేది ఈ న్యాయానికి చాలా దగ్గరగా ఉన్న సామెతగా చెప్పుకోవచ్చు."

ఇలా అసంభవమైన వాటిని పొందాలని చేసే ప్రయత్నం,గగనంలో పూలు కోసుకోవడం లాంటిదని, అది వృధా ప్రయాస అని చెప్పేటప్పుడు ఇలా ఆకాశ కుసుమ న్యాయము లేదా గగన కుసుమ న్యాయము అంటారు.

ఇలాంటి పోలికలను ఉపమానాలతో కూడిన న్యాయాలను సందర్భానుసారంగా ఉపయోగించిన మన వెనుకటి తరం ఎంత గొప్పదో కదా!.

-పురిమళ్ల సునంద
9441815722

'చిరునవ్వు' గ్రంథావిష్కరణలో వడ్డేపల్లికి పురస్కార ప్రదానం

కవి వడ్డేపల్లి కృష్ణకు పురస్కారం అందజేస్తున్న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, చిరునవ్వు సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కవి ఉమ్మడిసింగు రాఘవరావు రచించిన 'చిరునవ్వు' గ్రంథావిష్కరణ సభ రచయిత వడ్డేపల్లి కృష్ణకు 'ఉమ్మడిసింగు కృష్ణారావు స్మారక జీవన సాఫల్య పురస్కార ప్రధానత్సోవం'జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అతిథిగా హాజరై చిరునవ్వు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం వడ్డేపల్లి కృష్ణకు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. సినీ దర్శకుడు నిష్ణల గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానస ఆర్ట్స్ అధ్యక్షుడు బండారుపల్లి రామచందర్‌రావు, లలితవాణి, వి. శ్రీనివాస్, విభాను, రాధాకుసుమ, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబం అలయ్ బలయ్

హైదరాబాద్ అక్టోబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబం అలయ్ బలయ్ హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోప్రారంబమైంది. ప్రతి ఏటా దసరా మరుసటి రోజు రాజకీయ నేతలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో . జరుగుతున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే. కేశవరావు . కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మీనాక్షీ లేఖి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు జానారెడ్డి, కంభంపాటి హరిబాబు, రాధా కృష్ణన్, వీ.హనుమంతరావు, ప్రముఖులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారందరిని దత్తాత్రేయ శాలువాతో సన్మానించారు.

డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" గారి
99వ జయంతి సందర్భంగా
జానమద్ది సాహితి పీఠం, కడప వారిచే
11వ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవానికి
మిమ్ములను బంధుమిత్ర సమేతంగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం...

వేదిక
బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరం
సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, ఎర్రముక్కపల్లె, కడప
తేది - సమయం
29.10.2023 ఆదివారం ఉదయం 10:30 గంటలకు

సభాసమన్వయం
జానమద్ది విజయభాస్కర్
మేనేజింగ్ ట్రస్టీ, జానమద్ది సాహితీ పీఠం, కడప
నిర్వహణ
జానమద్ది కుటుంబ సభ్యులు - మిత్రులు
చరవాణి : 94406 73556; 91826 35519

జానమద్ది సాహితీ పీఠం, కడప వారిచే
సాహిత్య సేవా పురస్కార ప్రదాన సభ

పురస్కార గ్రహీతలు
డా॥ నాగసూరి వేణుగోపాల్ గారు
ప్రముఖ రచయిత మరియు విశ్రాంత సంచాలకులు ఆకాశవాణి
సభాధ్యక్షులు
శ్రీ కరణం సత్యనారాయణరావుగారి రామారావు గారు
కార్యనిర్వహణాధికారి, శ్రీ, కనకదుర్గ ఆలయం, విజయవాడ
ముఖ్య అతిథి
గౌ॥ శ్రీ జస్టిస్ ఉపమాక దుర్గా ప్రసాద్ రావు గారు
న్యాయమూర్తులు, ఆం.ప్ర. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం
గౌరవ అతిథులు
శ్రీ ఎం.వి. రామచంద్రారెడ్డి గారు
శాసనమండలి సభ్యులు
ఆచార్య శ్రీ చింతా సుధాకర్ గారు
ఉపకులపతి, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప
డా॥ వై.పి. వెంకటసుబ్బయ్య గారు
కులసచివులు, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప

కీ॥శే॥ డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి 'బ్రౌన్ శాస్త్రి' స్మారక ఉపన్యాసం
అంశం : తెలుగు భాషా ప్రాశస్త్యం - పద్యవైభవం
ప్రధానవక్త : శ్రీ యలమర్తి మధుసూదన
ప్రముఖ కవి, గాయకులు

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక
నిర్వహిస్తున్న
'బుధవారం బాద్షా'
పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ:
శ్రీమత